సాక్షి 24|7

విజయనగరం

సోమవారం 28-8-2017

గిరిజనుడి హత్య

- మద్యం మత్తులో కత్తితో దాడి
- పోలీసుల అదుపులో నిందితుడు

-3లో




హత్యకు గురైన గమ్మిల పొట్టియ్య

గూడు లేని బతుకులు

ఇల్లు.. ప్రతి కుటుంబం కనీస అవసరం. ఇంటి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వం దీనిని విస్మరించడంతో పేదలు పక్కా ఇంటి భాగ్యానికి దూరమవుతున్నారు. పూరి పాకలు, రేకుల ఇళ్లు, శిథిలమైన పెంకిటిళ్లలో కాలం వెళ్లదీస్తున్నారు. ఇళ్లు మంజూరు, బిల్లుల చెల్లింపులో రాజకీయ జోక్యం పేదలకు పక్కా ఇంటిని దూరం చేస్తోంది. ఇంటి పథకాల లక్ష్యం నీరుగారుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్న ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని విస్మరించడం వారికి శాపంగా మారింది.





- జిల్లాలోని పేదలకు కలగా మారిన పక్కా ఇంటి భాగ్యం
- పడకేసిన గృహ నిర్మాణ పథకాలు
- ఎన్టీఆర్ హౌసింగ్‌లో ప్రారంభం కాని 2,947 ఇళ్లు
- కేంద్ర ప్రభుత్వ పథకంలో పూర్తయినవి కేవలం 248
- లబ్ధిదారులదే తప్పంటూ నెట్టేస్తున్న అధికారులు
- నచ్చినవారికే నిధులు పంచుతున్న పాలకులు
- గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్న పేదలు

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

ప్రభుత్వం వచ్చి మూడేళ్లయ్యింది. పేదలకు మాత్రం గూడు ఏర్పరచలేకపోయింది. అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవాడికీ ఇల్లు కట్టించే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని గత ఎన్నికల్లో చంద్రబాబు హామీ గుప్పించారు. అధికారంలోకి వచ్చాక అనేక హామీలతో పాటే దీనినీ మర్చిపోయారు. తమ పార్టీ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల మేరకు అడపాదడపా సొంత కార్యకర్తల కోసం పలు ఇళ్లు మంజూరు చేసి అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు.

లబ్ధిదారులపై తప్పు నెట్టివేస్తూ..

జిల్లాలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద 2,947 ఇళ్లు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో 3,550 ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో

పాఠ్యాంశాలను పాటలుగా మలచి...



బొంతలకోటి శంకరరావు

విజయనగరం జిల్లా ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం దక్కింది. బోధనా నైపుణ్యానికి గుర్తింపు లభించింది. కళారూపాలతో పాఠ్యాంశాలను బోధిస్తూ.. విద్యార్థులను ఆకర్షిస్తూ.. పాటలతో సమాజాన్ని జాగృతం చేయడంలో 'గురువు' పాత్ర పోషిస్తున్న శంకరరావును జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఈ అవార్డుకు రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపికకాగా అందులో మన జిల్లా నుంచి శంకరరావు ఎంపికయ్యారు.

-8,9లో

అందని 102 సేవలు..!

- అరకొరగా వాహనాలు
- సొంత ఖర్చులతో ఆస్పత్రుల నుంచి ఇంటికి చేరుకుంటున్న బాలింతలు



102 వాహనం లేక పోవడంతో నడిచి వెళ్లిపోతున్న కొమరాడ మండలం ఉలిపిరికి చెందిన తల్లీబిడ్డ

పార్వతీపురం టౌన్:

గర్భిణులను ప్రసవం కోసం ఆస్పత్రులకు చేర్చడం... తిరిగి ఇళ్లకు చేర్పించడంలో సాయపడే 102 వాహన సేవలు అందని ద్రాక్షగా మారాయి. తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్‌గా పేరుపొందిన సేవలు ప్రచారానికే పరిమితమయ్యాయి. మారుమూల గ్రామాల్లోని గర్భిణులను ఆస్పత్రులకు చేర్పించేందుకు

- మిగతా 2వ పేజీలో

గూడు లేని బతుకులు

మొదటి పేజీ తరువాయి

మంజూరు చేసినా ఇంత వరకూ 248 మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలో చాలా గృహాలకు బిల్లులు మంజూరు కాకపోవడంతో సగంలోనే నిర్మాణాలు ఆగిపోయాయి. నిర్మాణాలు సాగుతున్న వాటిలో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలవే ఎక్కువ. పాలకులు వారికి నచ్చిన వారినే లబ్ధిదారులుగా చేరుస్తూ వారికి మాత్రమే బిల్లులు మంజూరు చేయిస్తున్నారు. అధికారులు కూడా తమ వంతుగా స్వామి భక్తిని చాటుకుంటూ ప్రభుత్వాన్ని వెనకేసుకొస్తున్నారు. గృహ నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి ప్రజలే కారణమంటూ లబ్ధిదారులపైనే నెపం నెట్టేస్తున్నారు.



ప్రారంభంలోనే ఉన్న ఇంటి నిర్మాణం

పేరుకే పథకాలు..

జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాలు, 921 పంచాయతీల్లో 2,923 మధుర గ్రామాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద జిల్లాకు 10,500 ఇళ్లు మంజూరు చేసింది. వీటిలో మూడేళ్లలో 3,300 ఇళ్లే పూర్తయ్యాయి. ఈ పథకంలో మొత్తం యూనిట్ ధర రూ.1.50 లక్షలు కాగా దానిలో రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా రూ.95 వేలు వస్తుంది. 90 రోజులు ఉపాధి కూలీగా లెక్కించి రూ.17,460 కూడా తీసుకోవచ్చు. ఇటుకల కొనుగోలుకు రూ. 25,540, మరుగుదొడ్లు నిర్మాణం కోసం రూ.12 వేలు లబ్ధిదారునికి అందించాలి. అదే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంలో యూనిట్ ధర రూ.2 లక్షలు ఉంటే దానిలో 72 వేలు రాయితీగా ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.48 వేలు, 90 రోజులు ఉపాధి కూలీ రూ.17,460, ఇటుకల కొనుగోలుకు రూ.28,800, మరుగుదొడ్లు నిర్మాణం కోసం 15 వేలు, బ్యాంకు రుణం రూ.18,740 చొప్పున లబ్ధిదారునికి అందిస్తారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తికాని వాటికి ఒక్కో యూనిట్‌కి రూ.25 వేలు చొప్పున అందించాలని ఇటీవలే నిర్ణయించారు. దీనివల్ల 22 వేల మందికి లబ్ధిచేకూరనుంది. అయితే, ఇవన్నీ చెప్పుకోవడానికి, కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు చేరేది దీనిలో కొంత వరకే.



నా పేరు పట్టబోని గీతాంజిలి. మాది మెంటాడ మండలం తాటిపూడివలస. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసింది. ఉన్న పూరిగుడిసెను కూల్చివేయించి ఆ స్థలంలో కొత్త ఇల్లు నిర్మాణం ప్రారంభించాను. ఇంతవరకు బిల్లు అందలేదు. అప్పులు చేసి కొంతవరకు నిర్మాణం చేశాను. అప్పిచ్చిన వాళ్లు తిరిగి డబ్బులు అడుగుతున్నారు. ఇల్లు మధ్యలో ఆగిపోయింది. ఉన్న ఇల్లు పోయింది. కొత్త ఇల్లు పూర్తి కాలేదు. అప్పులు మాత్రం మిగిలాయి.

లబ్ధిదారులే ముందుకు రావడం లేదు



గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడంలేదు. అవగాహన లేకపోవడంతో త్వరగా నిర్మాణాలు చేపట్టడం లేదు. జూలై–సెప్టెంబర్ నెలల మధ్య వ్యవసాయ పనులు ఉంటాయి. వర్షాలు కురుస్తుంటాయి. ఇళ్ల నిర్మాణాలు పెద్దగా జరగవు. ముందే చేయొచ్చు. మేం ఆలస్యంగా అనుమతులు మంజూరు చేయడం వల్ల నిర్మాణాలు కూడా ఆలస్యమయ్యాయి. మధ్యలో నిలిచిపోయిన గృహాలకు కూడా ఇప్పుడు అదనపు నిధులు ఇవ్వనున్నాం.

–ఎస్.వి.రమణమూర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ (ఇన్‌చార్జ్), గృహ నిర్మాణ శాఖ

అందని 102 సేవలు..!

మొదటి పేజీ తరువాయి

వారి కుటుంబ సభ్యులకు అవస్థలు తప్పడం లేదు. సకాలంలో సేవలు అందక గర్భిణులు, శిశువుల మరణాలు నమోదవుతుండడం ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మొదట్లో వాహన సేవలు బాగానే అందేవని, ఇటీవల దూరమౌతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఆసుపత్రి వైద్యులకు, 102 సిబ్బందికి సమన్వయం లేకపోవడమే దీనికి కారణమన్న వాదన వినిపిస్తోంది. పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో కేవలం రెండు 102 వాహనాలే ఉండడంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఆసుపత్రి నుంచి ప్రతీరోజు 10 మంది వరకు బాలింతలు డిశ్చార్జి అవుతున్నారు. వీరిని స్వస్థలాలకు చేర్చేందుకు వాహనాలు సరిపడడంలేదు. రెండు వాహనాల్లో ఇద్దరు తల్లులు, బిడ్డలను వారి గ్రామాల్లో దింపి వచ్చేవరకు మిగిలిన తల్లులు, బిడ్డలు నిరీక్షించాల్సి వస్తోంది. డిస్చార్జి ఇవ్వడంతో ఆసుపత్రిలో ఉండే అవకాశం కూడా లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కొందరు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.



వాహనం రాదని చెప్పడంతో కారును అద్దెకు తీసుకుని వెళ్తున్న బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తల్లీబిడ్డ

జిల్లాల్లో ఉన్న 102 వాహనాలు: 14

102 సేవలు అందుబాటులో ఉన్న ఆసుపత్రులు: 14

సేవలు అందించాల్సిన సమయం: ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు

సేవలందించాల్సిన మండలాలు:
పార్వతీపురం, కురుపాం, భద్రగిరి, బొబ్బిలి, బాడంగి, సాలూరు, ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి, విజయనగరం(గోషా), కొత్తవలస



102 వాహనం

వాహనాలు వచ్చేవరకు ఉండడం లేదు..

ఆసుపత్రుల్లో ప్రసవం కోసం వచ్చిన వారికి ఆసుపత్రి వైద్యులు డిశ్చార్జి ఇచ్చిన తరువాత వారిని వాహనంలో ఎక్కించుకుని వారి గ్రామాలకు వెళ్తున్నాం. తిరిగి వచ్చేలోపు ఆసుపత్రిలో వేచి చూస్తున్న బాలింతలు ఉండకుండా స్వచ్ఛందంగా వెళ్లిపోతున్నారు. ఒకరిని దింపి రావడానికి గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. ఈ లోపు వీరు ప్రయివేటు వాహనాలను ఆశ్రయించి వెళ్లిపోతున్నారు. రెండే వాహనాలు ఉండడంతో సమస్య తప్పడం లేదు.

–మన్మథనాయుడు, కోఆర్డినేటర్

మరో ప్రసవ మరణం

- వైద్యం అందక గిరిజన బాలింత, శిశువు మృతి



మృతురాలు తాడంగి తులసి (ఫైల్ ఫొటో)

సాలూరు రూరల్: మన్యంలో ప్రసవ మరణాలు ఆగడం లేదు. ఇటీవల కాలంలో వైద్యం అందక ఓ ఇద్దరు గిరిజన బాలింతలు తనువు చాలించగా సాలూరు మండలంలోని తోణాం గ్రామంలో మరో బాలింత ఆదివారం మరణించింది. ప్రసవమంటే మరణమే అన్న భయం గిరిజనుల్లో నెలకొంది. తోణాం పంచాయతీ దిగువ మెండంగి గిరిజన గ్రామానికి చెందిన ఎనిమిది నెలల గర్భిణి తాడంగి తులసి (25)కు ఆదివారం వేకువజామున 4 గంటలకు పురిటి నొప్పులు ఆరంభమయ్యాయి. ఇంటిలోనే ప్రసవం జరగగా పుట్టిన మగబిడ్డ చనిపోయాడు. తులసికి రక్తస్రావం ఆగకపోవడం, ఫిట్స్ లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఉదయం 5 గంటల 11 నిమిషాలకు 108కు ఫోన్ చేశారు. గంట ఆలస్యంగా 6 గంటల 10 నిమిషాలకు 108 వాహనం దిగువమెం డంగి గ్రామానికి చేరుకుంది. 7 గంటల 15 నిమిషాలకు సాలూరు సీహెచ్‌సీకి ఆమెను తరలించినట్టు 108 సిబ్బంది చెబుతున్నారు. అయితే, 8 గంటల 30 నిమిషాలకు ఆస్పత్రిలో చేర్చారని వైద్యులు తెలుపుతున్నారు. ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తుండగానే 9 గంటల 5 నిమిషాల సమయంలో తులసి మృతి చెందింది. ఆమెకు విష్ణు (ఐదేళ్లు), వంశీ (మూడేళ్లు) ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఆమెకు ఇది మూడో కాన్పు. భార్య తులసి, పుట్టిన పసి బిడ్డ మరణాలతో భర్త సన్యాసి, బంధువులు ఆస్పత్రి వద్ద కన్నీటిపర్యంతమయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పీహెచ్‌సీ ఉన్నా అందని సేవలు...

గ్రామానికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో తోణాం పీహెచ్‌సీ ఉంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకే తెరిచి ఉంటుంది. మిగిలిన వేళల్లో అత్యవసర సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందడంలేదు. సాలూరు సీహెచ్‌సీకి తరలించేందుకు గంటల తరబడి సమయం పడుతుండడంతో మరణాలు సంభవిస్తున్నాయి. పీహెచ్‌సీ 24 గంటలు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు అప్పట్లో తెలిపినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా పీహెచ్‌సీ 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

స్నేహలతమురళీకి జీవితకాల సాఫల్య పురస్కారం



స్నేహలత మురళి

విజయనగరం మున్సిపాలిటీ: ప్రముఖ జానపద గాయని, వర్ధమాన సంగీత దర్శకురాలు, వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి ముని మనుమరాలు స్నేహలత మురళీకి ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్–105 ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జీవిత కాల సాఫల్య పురస్కారం ప్రకటించింది. క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. గతంలో ఈ పురస్కారాన్ని వోలేటి పార్వతీశం, ద్వానా శాస్త్రి అందుకున్నారని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత గిడుగు రాజేశ్వరరావు, ప్రముఖ జానపద గాయని గిడుగు లలితల కుమార్తె స్నేహలత బతుకమ్మ పాటలు, గొబ్బిపాటలు, రాయలసీమ దంపుడు పాటలు పాడటంలో సిద్ధహస్తురాలు. పద్మభూషణ్ నూకల చినసత్యనారాయణ, పద్మశ్రీ శ్రీరంగం గోపాలరత్నం వంటి మహనీయుల వద్ద సంగీత సాధన చేశారని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం పూల్‌బాగ్:

జిల్లాలో 2016–17 సంవత్సరానికి సంబంధించి ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద మంజూరయిన ఇళ్ల నిర్మాణాలు వచ్చే శనివారంలోగా ప్రారంభించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలోని ఆడిటోరి యంలో గృహనిర్మాణాలపై అధికారులతో ఆది వారం సమీక్షించారు. 2108–19 సంవత్సరం ప్రతిపాదనలు సెప్టెంబర్ 5వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధులను వినియోగించి 90 రోజుల పని దినాలకు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎస్వీ రమణమూర్తి, ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు. అనంతరం మరుగుదొడ్లు నిర్మాణంపై ఎంపీడీవోలు, వెలుగు, పంచాయతీరాజ్, ఉపాధిహామీ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో చేపట్టిన లక్ష మరుగుదొడ్లు నిర్మాణ కార్యక్రమంలో అన్ని స్థాయిల సిబ్బంది భాగస్వాములు కావాలని సూచించారు. అక్టోబర్ 2 నాటికి నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. దీనికోసం పల్లె ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. సమావేశంలో జేసీ-2 నాగేశ్వరరావు, జెడ్పీ సీఈవో అనిత, డ్వామా పీడీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుడి హత్య



హత్యకు గురైన గమ్మిల పొట్టియ్య

- మద్యం మత్తులో...
- పోలీసుల అదుపులో నిందితుడు
- పుట్టిన రోజు తెచ్చిన వివాదం

ఓ చిన్న వివాదం చినికిచినికి గాలివానైంది. ఇద్దరు మధ్య ప్రారంభమైన వివాదం చివరకు ఓ వ్యక్తి హత్యకు దారితీసింది. మద్యం మత్తులోనే ఈ వివాదం ప్రారంభమై కత్తితో దాడి చేసిన స్థితికి వెళ్లడంతో 30 సంవత్సరాల గిరిజనుడు గమ్మిల పొట్టియ్య హత మయ్యాడు. వివరాల్లోకి వెళ్తే...



హత్యకు ఉపయోగించిన కత్తి

మెంటాడ(సాలూరు):

మండలంలోని ఆగూరు పంచాయతీ శివారు సంగంగుడ్డివలస గిరిజన గ్రామానికి చెందిన గమ్మిల పొట్టియ్య(ఉరఫ్ రాజు, 30) శనివారం సాయంత్రం హత్యకు గురయ్యాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ హత్యకు సంబంధించి గిరిజనులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగంగుడ్డివలస గ్రామానికి చెందిన కొర్రా చిన్నయ్య కుమారుడు బాలరాజు(4) పుట్టిన రోజు సందర్భంగా శనివారం గ్రామంలో సౌండు బాక్సులు ఏర్పాటు చేశాడు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన పాటల కోసం మెమోరీ కార్డును మృతుడు పొట్టియ్య తీశాడనే అనుమానంతో చిన్నయ్య ప్రశ్నించాడు. ఇది కాస్త ఇద్దరి మధ్య వివాదానికి దారితీసింది. అప్పటికే ఇద్దరూ బాగా మద్యం మత్తులో ఉండడం ఈ ఘర్షణలో కొర్రా చిన్నయ్య పొట్టియ్యను కొట్టాడు. దీంతో పొట్టియ్య బావమరిది కొర్రా లక్ష్మణ(సాలూరు మండలం కొట్టుపురం) చిన్నయ్యను కొట్టాడు. దీంతో చిన్నయ్య పొట్టియ్య కుడి వైపు ఛాతీపై కత్తితో పొడిచాడు. దీంతో పొట్టియ్య అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానిక గిరిజనులు తెలిపారు. విషయం తెలుసుకున్న గజపతినగరం సీఐ లీలారావు, ఆంద్ర ఎస్ఐ ఎస్.భాస్కరరావు ఆదివారం ఉదయం సంగంగుడ్డివలస గ్రామానికి వెళ్లారు. హత్యకు సంబంధించిన వివరాలను సేకరించారు. హత్యకు ఉపయోగించిన కత్తిని సంఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. మృతుని భార్య రమణమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొట్టియ్య మృతిపై దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసిన కొర్రా చిన్నయ్య, మృతుని బావమరిది కొర్రా లక్ష్మణలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతునికి భార్య రమణమ్మ, కుమార్తె ఆదిలక్ష్మి ఉన్నారు. మృతదేహానికి పెద్దల సమక్షంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతుని భార్య, కుమార్తె



పోలీసుల అదుపులో నిందితుడు చిన్నయ్య

మద్యం షాపు ఏర్పాటుపై నిరసన



రెండవ మద్యం షాపు ఏర్పాటును నిరసిస్తున్న మహిళలు

కొత్తవలస(ఎస్.కోట): మండలంలోని కంఠకాపల్లి పంచాయతీ పరిధిలో శారద కర్మాగారం సమీపంలో రెండవ మద్యం దుకాణం ఏర్పాటుపై ఆదివారం మహిళలు ఆందోళన చేశారు. పంచాయతీ వార్డు సభ్యులు ఇ.వరప్రసాద్, బి.గంగునాయుడు ఆధ్వర్యంలో మహిళలు వైన్స్‌షాపు వద్ద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే నాయుడు వైన్స్ పేరుతో ఒక మద్యం దుకాణం ప్రారంభించారని మళ్లీ పక్కనే హాసిని వైన్స్ పేరుతో మరో దుకాణం ప్రారంభించారని ఇదేక్కడ చోద్యమని ప్రశ్నించారు. ప్రభుత్వ పాలసీకి ఇది వ్యతిరేకమని దీన్ని తక్షణమే తొలగించాలని ఎక్సైజ్ పోలీసులను కోరారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో యాళ్ల

బొబ్బిలి రూరల్: బొబ్బిలికి చెందిన గణితం మాస్టారు యాళ్ల శ్రీనివాసరావు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీనివాసరావుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసినట్లు నిర్వాహకులు తెలిపి నమోదైనట్లు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కాగా శ్రీనివాసరావు స్వగ్రామం సీతానగరం మండలం జానుమళ్లు వలస. ప్రస్తుతం నారాయణ పాఠశాలలలో గణిత అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. 1 నుంచి 100వరకు స్క్వేర్స్(వర్గాలు) కేవలం 4నిమిషాల కంటే తక్కువ సమయంలోను, 1నుంచి 100వరకు క్యూబ్(ఘనాల)ను 8 నిమిషాల 36సెకన్లలోను తెలపడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయినట్లు, శబ్దాక్షర పద్ధతిలో వివరణలతో పాటు గణితంలో సెవెన్ వాల్యూమ్స్ ఆఫ్ బుక్స్ రాసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. శ్రీనివాసరావును పలువురు అభినందించారు.



:ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైనట్లు రికార్డు అందిస్తున్న నిర్వాహకులు

పిచ్చికుక్క దాడిలో ఏడుగురికి గాయాలు





పిచ్చికుక్క దాడిలో గాయపడ్డ బాధితులు (ఇన్‌సెట్లో) పిచ్చికుక్క దాడిలో గాయాలు

శృంగవరపుకోట: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి పలువురిని గాయపరిచింది. గాయపడ్డ వారిలో పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన వై.అప్పారావు, కర్రి అప్పారావు, కోలా సురేష్, పందిరప్పన్న జంక్షన్‌కు చెందిన జె.ప్రణతి, ప్రకాశం మార్కెట్‌కు చెందిన ఎం.సత్యనారాయణ, జాలారి వీధికి చెందిన బెహరా శ్యాం, శ్రీనివాసా కాలనీకి చెందిన బసవబోయిన శంకరరావు ఉన్నారు. గాయపడ్డ వారందరూ ఎస్.కోటలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఎస్.కోట పట్టణంలో కుక్కల సంచారం ఎక్కువైందని రాత్రిపూట ఇళ్లకు వెళ్లాలంటే భయమేస్తుందని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే కుక్కలను నిర్మూలించాలని స్థానికులు కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం పట్టణ శివారున ఓ ఐటీఐ కళాశాల వద్ద జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పార్వతీపురం పట్టణ ఎస్ఐ ఎం.రాజేష్ ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1950లు నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు.

ఇంటికి చేరిన అదృశ్యమైన బాలుడు

- పాఠశాలకని వెళ్లి రోజున్నర తరువాత ఇంటికి...



విద్యార్థి చక్రధర్

శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని ఒక ప్రైవేటు హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సంబారు చక్రధర్ అనే 12 సంవత్సరాల బాలుడు కనిపించని వైనంపై ఎస్.కోట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రోజూలాగే శనివారం మధ్యాహ్నం 1గంట సమయంలో విద్యార్థి చక్రధర్ స్కూలు నుంచి శ్రీనివాసా కాలనీలో ఉన్న ఇంటికి బయలుదేరాడు. అయితే ఇంటికి చేరుకోకపోవటంతో తండ్రి సత్యనారాయణ, తల్లి రమాదేవి ఆందోళన చెంది స్కూలులో వాకబు చేయటంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ బాలుడి ఆచూకీ లభ్యం కాకపోవటంతో స్థానిక పోలీసుస్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయటంతో మిస్సింగ్ కేసు నమోదైంది. కాగా పోలీసులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల సీసీ కెమెరాల పుటేజీ ఆధారం చేసుకుని బాలుడు చక్రధర్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తుండగా స్థానిక దేవి ఆలయం వద్ద గల సీసీ కెమెరాలో ఆ బాలుడు వెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. అటు వైపు నుంచి ఎక్కడకు వెళ్లాడో పోలీసులు ఆరా తీయటంతో పాటు జిల్లాలోని పలు పోలీసుస్టేషన్లకు బాలుని చిత్రాలతో కూడిన సమాచారం అందజేసి చక్రధర్ ఆచూకీని కనిపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 7.30 గంటలకు గుర్తు తెలియని యువకుడు బైక్‌పై వచ్చి విశాఖ–అరుకు రోడ్డులోని బాబా గుడి వద్ద దించి వెళ్లిపోయాడు. అదే సమయంలో అక్కడకు వచ్చిన బాలుని బంధువులు చక్రధర్‌ను గుర్తించి ఇంటికి తీసుకువెళ్లి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే శనివారం మధ్యాహ్నం అదృశ్యమైన చక్రధర్ ఆదివారం రాత్రి వరకు ఎక్కడ ఉన్నాడన్నది తెలియాల్సి ఉంది.

బావిలో పడి మహిళ మృతి



రమణమ్మ మృతదేహం

గరివిడి(చీపురుపల్లి):

మండలంలోని శివరాం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో దుస్తులు ఉతికేందుకు వెళ్లి చేదతో నీరు తోడుతుండగా బావిలో పడి ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నక్కిడాపు రమణమ్మ (40) దుస్తులు ఉతికేందుకు గ్రామంలో ఉన్న పంచాయతీ భావి వద్దకు వెళ్లింది. బావిలో నీరు తోడుతుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయి ఉండొచ్చని పేర్కొంటున్నారు. ఆమె భర్త చెన్నైలో కూలీ పని కోసం వెళ్లిపోయాడని, రమణమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్టు తెలిపారు. ప్రమీల డిగ్రీ, మౌనిక ఇంటర్మీడియట్‌లు చదువుతున్నారు. వీరిద్దరూ ఆదివారం చర్చికు వెళ్లొచ్చి ఇంటి వద్ద వెతకగా బావి దగ్గర దుస్తులు, బకెట్ ఉండటంతో గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ వారు బావిలో మృతదేహాన్ని గుర్తించి బయటకు తీయించారు. ఎస్ఐ శ్రీణివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బొలేరో వాహనం ఢీకొని వృద్ధునికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనార్ధనరావు

పార్వతీపురం టౌన్: బొలేరో వాహనం ఢీకొని వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే...పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని రాయగడ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం నడుస్తూ వెళ్తున్న కొత్తకోట జనార్ధనరావును రాయగడ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో జనార్ధనరావు తలకు, నడుము, ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన జనార్ధనరావును స్థానికులు 108 వాహనంలో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందజేస్తున్నారు. దీంతో అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంస్థల ఫోన్ నంబర్లు

1)	సహజ సాంస్కృతిక సంస్థ	–	9440343479
2)	శ్రీమయూరీ నృత్యాలయ	–	8142106671
3)	భగవతీ నృత్యకళామందిర్	–	8106515599
4)	ఘంటసాల స్మారక కళాపీఠం	–	9908410884
5)	నర్తనశాల	–	9912880099
6)	వికాస తరంగిణి	–	9347522850
7)	పైడితల్లి అమ్మవారి దేవస్థానం	–	9491000710
8)	జ్ఞానసరస్వతీ ఆలయం	–	235896
9)	దేవాదాయశాఖ జిల్లా ఎసీ కార్యాలయం	–	222590
10)	టిటీడీ దేవస్థానం	–	222769
11)	కన్యకపరమేశ్వరీ దేవస్థానం	–	226080
12)	రామనారాయణం	–	9347017145
13)	గురుకృప యోగా శిక్షణాలయం	–	9248413970
14)	బ్రహ్మకుమారీస్	–	7680928786
15)	సాగి శివ సీతారామరాజు స్మారక కళాపీఠం	–	9440836911
16)	శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ	–	9490010500
17)	కౌముదీ పరిషత్	–	9441749462
18)	తెలుగుభాషాపరిరక్షణా సమితి	–	9490462262
19)	సాయి ఫౌండేషన్	–	233466
20)	గురజాడ సాంస్కృతిక సమాఖ్య	–	9848145230
21)	గేట్ చారిటబుల్ ట్రస్ట్	–	9966288858
22)	ఆదిభట్ల ఆరాధన సంఘం	–	226826
23)	విజయభావన సాహితీసమాఖ్య	–	9440435262
24)	సాహితీ స్రవంతి	–	9441176882
25)	గిడుగు, తెలుగుభాషా, జానపద కళాపీఠం	–	9704798643
26)	ఎ.పి థియేటర్స్ అసోసియేషన్	–	9848293293
27)	అంట్యాకుల పైడిరాజు స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్	–	7306762835
28)	మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల	–	9440169699
29)	మహారాజ సంస్కృత కళాశాల	–	8790607303
30)	అమృత శ్రీవర్షిణి స్కూల్ ఆఫ్ డ్యాన్స్	–	9849812456
31)	రవికుమార్ నాట్యాలయ	–	9440461990
32)	వైష్ణవీ కళాక్షేత్రం	–	9618321537

నేటి కార్యక్రమాలు

- ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారికి వేకువ జామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ఈవో పీఎస్‌వీఎస్ భానురాజా తెలిపారు. అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు జరుపుతామన్నారు. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనంగుడి ఆవరణలో చండీహోమం నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించి మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు.
- స్థానిక శివాలయం వీధిలోని అతి పురాతన శివాలయంలో వేకువ జాము నుంచి అభిషేకం చేస్తామని ఈవో బీఎల్ నగేష్ తెలిపారు. భక్తులు తమ స్వహస్తాలతో స్వామివారికి అభిషేకాలు చేసుకోవచ్చన్నారు.
- స్థానిక ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ఎస్పీ గ్రీవెన్స్‌సెల్ నిర్వహించనున్నారు. ఫిర్యాదుదారులు నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదుల అందజేయాలని ఎస్పీ ఎల్.కె.వి.రంగారావు తెలిపారు.

విజయనగరం టౌన్

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

- నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.8 °	26.6 °

నేడు : ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం కాస్త వేడిగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండవచ్చు. గరిష్టం 32డి. కనిష్టం: 26డి.

రేపు : ఓ మోస్తరు వానకురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం ఒత్తిడిగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండవచ్చు. గరిష్టం 32 డి. కనిష్టం: 25డి.

బుధవారం: ఓ మోస్తరు వానపడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం ఒత్తిడిగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం: 33డి. కనిష్టం:26డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు కిలో (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 92	రూ. 154	రూ. 164

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	360–00
విజయనగరం	364–00
శ్రీకాకుళం	364–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,200
బంగారం (22సి. 10గ్రా)	27,780
వెండి కిలో	40,500

మీకోసం

4న చలో విజయవాడ

- వీఆర్వోల సంఘం జిల్లా కార్యదర్శి జీవా

విజయనగరం ఫూల్‌బాగ్: వీఆర్వోల సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 4న చలో విజయవాడ కార్యక్రమం తలపెట్టినట్టు ఆ సంఘ జిల్లా కార్యదర్శి టి.జీవా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 010 పద్దు విధానాన్ని పునరుద్ధరించాలని, తెలంగాణ రాష్ట్రంలో వలె జీతాలు పెంచాలని, తెలుపు రేషన్ కార్డులు పునరుద్ధరించాలని కోరుతూ నిర్వహించే కార్యక్రమంలో వీఆర్వోలందరూ పాల్గొనాలని కోరారు.

మంత్రి గంటా, ప్రభుత్వ సలహాదారు రాక నేడు

విజయనగరం గంటస్తంభం: రాష్ట్ర మానవ వనరుల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ సోమవారం జిల్లాకు రానున్నారు. ఉదయం 10.30 గంటలకు గురజాడ స్వగృహం వద్ద ప్రారంభమయ్యే కన్యాశుల్కం ఉత్సవాల్లో పాల్గొననున్నారు.అనంతరం చింతలవలస బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30	నంద్యాల జడ్జిమెంట్
మ.12.00	నంద్యాల జడ్జిమెంట్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	పండగ వేళ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐపీ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

అధ్వానంగా అయ్యన్నపేట

- క్షీణిస్తున్న పారిశుద్ధ్యం
- పందుల స్వైరవిహారంతో ఇక్కట్లు
- ప్రబలుతున్న అంటువ్యాధులు


ఇళ్ల సమీపంలో చెత్త, చెదారాలు


రోడ్డుపైనే మురుగునీరు

విజయనగరం రూరల్:

మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డు అయ్యన్నపేట సమస్యల సుడిలో కొట్టు మిట్టాడుతోంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం క్షీణించడంతో అంటురోగా లు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం మున్సిపాలిటీలో విలీనమై నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికిరువైపులా కాలువలు నిర్మించక పోవడంతో రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. కొన్నిచోట్ల మురుగునీటి కాలువలు చెత్త,చెదారాల తో నిండిపోయాయి. రోడ్డుపైనే మురుగునీ రు, కుళ్లిన వ్యర్థాలు ఉండడంతో విద్యార్థులు ముక్కు మూసుకుని మరీ వెళ్లాల్సివస్తోంది. అలాగే తాగునీటి కుళాయిలు మురుగునీటికి ఆనుకుని ఉండడంతో నీరు కలుషితమవుతోంది. ఇదేనీటిని తాగేందుకు వినియోగిస్తుండడంతో రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే పారిశుద్ధ్య నిర్వహణకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఎటువంటి పను లు చేపట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

విచ్చల విడిగా పందుల సంచారం..

వార్డు పరిధిలోని అయ్యన్నపేట, కాళీఘాట్ కాల నీలో పారిశుద్ధ్యం క్షీణించడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే పంట పొలాలను నాశనం చేస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ఇప్ప టికై నా మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేప ట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పందులతో ఇబ్బంది



గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. అలాగే కాళీఘాట్ కాలనీకి ఆనుకుని పంటలపై పందులు పడి పంటలను నాశనం చేయడంతో రైతులు నష్టపోతున్నారు.

– మజ్జి త్రినాథరావు, అయ్యన్నపేట

పశువధ నిలిపివేయాలి

- ఏపీ గోసంరక్షణ సమాఖ్య అధ్యక్షుడు లోగిశ

విజయనగరం కంటోన్మెంట్: వచ్చే నెలలో జరగనున్న బక్రీద్ పండుగ సంద ర్భంగా జిల్లాలో పశువధ జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ కోరారు. ఆదివారం స్థానిక సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బక్రీద్ నేపథ్యం లో జిల్లాలో వేలాది పశువులను వధించి మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తా రన్నారు. ఈ విషయంలో జంతుబలులు జరగకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ విషయమై ఇప్పటికే సుప్రీంకోర్టు, హైకోర్టు పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఇమంది సుధీర్, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి రవిశంకర్, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు నీలాపుదేవి, పాల్గొన్నారు.

అదనపు భవనం మంజూరు చేయాలి

విజయనగరం గంటస్తంభం: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి అదనపు భవనం మంజూరు చేయాలని సంఘ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి , కార్యదర్శి ఎం. గంగప్రసాదరావు విజయనగరం ఎంపీ, కేంద్రమంత్రి అశోక్‌గజప తిరాజును కోరారు. ఆదివారం ఆయన్ని కలిసిన సంఘ నాయకులు మాట్లాడుతూ, విజయన గరం పట్టణం, జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో 500 మంది నాలుగో తరగతి ఉద్యోగులున్నారన్నారు. పాత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేసి భవన నిర్మా ణానికి సహకరించాలని కోరారు.

అలరించిన సంకీర్తనామృతం

విజయనగరం రూరల్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్ర మైన రామనారాయణంలో ఆదివారం సాయం త్రం ఎ.లక్ష్మీశైలజచే ఏర్పాటు చేసిన సంకీర్త నామృతం కార్యక్రమం భక్తులు, పర్యాటకులను అలరించింది. ఏ రీతిన కీర్తి...తిరు తిరు జవ రాల...కొండలలో నెలకొన్న.. పొడగంటి వయ్యా నిన్ను.. తదితర కీర్తనకుల ఆహూతులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. మృదం గంపై శ్రీనివాస్, వయోలిన్‌పై సుబ్బరాజు సహ కరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



సెల్ఫీ విత్ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్


ఎం.శ్రీహర్ష, పాల్‌నగర్, విజయనగరం


ఎ.విజయ్‌గణేష్, కంటోన్మెంట్, విజయనగరం

పాడి-పంట

గొర్రెల పెంపకంతో ఆర్థిక వృద్ధి



గొర్రెల మంద

విజయనగరం ఫోర్ట్ :

జిల్లాలో పశు పోషణకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అంతే ప్రాధాన్యాన్ని మళ్లీ గొర్రెలు, మేకల పెంపకానికి ఇస్తుంటారు. చాలా కుటుంబాల వారైతే గొర్రెల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకుంటున్నారు. చిన్న సంఖ్యలో గొర్రెలను కొనుగోలు చేసి పోషించి పెద్ద మందలాగా వృద్ధి చేసి లాభాలు పెంచుకుంటున్నారు. ఈ మేరకు అధిక లాభాలు రావాలంటే ఏం చేయాలన్న విషయాలను జొన్నవలస పశువైద్యాధికారి జి.రాధిక పేర్కొన్నారు. పెంపకం, వ్యాధుల నివారణ, లాభాలు తదితర విషయాలను వివరించారు.

పిల్లలకు అందించాల్సిన ఆహారం..

గొర్రె పిల్లలు పుట్టిన 15 రోజుల తర్వాత నుంచి లేత గడ్డి పోగులను తినడం ప్రారంభిస్తాయి. 2 నెలల వయస్సు వచ్చే వరకు రోజుకు 8 గంటలకు ఒకసారి తల్లిపాలు తాగించాలి. మూడు నెలల వయస్సు వచ్చిన తర్వాత 12 గంటలకు ఒకసారి పాలు తాగేలా చూడాలి. 90 రోజుల తర్వాత తల్లి గొర్రె నుంచి వేరుసి మేతకు తీసుకెళ్లాలి. మేలు రకమైన జొన్న, మొక్కజొన్న, సబాబుల్, అవిసే, దిరిసెనం, వేప ఆకులను తినిపించడం వల్ల త్వరగా ఎదిగి బరువు బాగా పెరుగుతుంది. ఎల్లవేలలా తాగేందుకు మంచి నీటిని అందుబాటులో ఉంచాలి. చిరుధాన్యాలు తక్కువ రేటుకు దొరకుతాయి. వాటిని పిండి చేయించి ఉప్పుతో కలిపి కొద్దికొద్దిగా ఉదయం, సాయంత్రం వేళ తినిపిస్తే బాగా బలిష్టంగా తయారవుతాయి.

సంరక్షణ..

పుట్టిన ప్రతీ గొర్రె పిల్లను సంరక్షించుకుంటే కాపరులకు, యాజమానులకు లాభదాయకంగా ఉంటుంది. పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాల్లో ఉన్న జిగురు పదార్థాన్ని తీసివేయాలి. బొడ్డు నరాన్ని రెండు, మూడు అంగుళాలు ఉంచి శుభ్రమైన బ్లేడుతో కత్తిరించి టింక్చర్ అయోడిన్ పూయాలి. పుట్టిన వెంటనే 15 నిమిషాల్లో పిల్లలను తల్లి గొర్రె దగ్గరకు చేర్చి ముర్రు పాలను మూడు, నాలుగు రోజుల వరకు తాగించాలి.

వ్యాధుల నివారణ ఇలా..

గొర్రె పిల్లలు పుట్టిన 7, 8, 9 రోజుల్లో యాంటి బయాటిక్స్‌ను, 10, 11, 12 రోజుల్లో మెట్రానిడాజోల్, ప్యూరానిడిజోల్ రకపు మందులను కిలో బరువుకు 90 మిల్లీ గ్రాములు తాగిస్తే వ్యాధులు దరిచేరవు. 21వ రోజున అంతర పరాన్న జీవుల నివారణ కోసం నట్టల మందులు తాగించాలి. అలాగే మూడు నెలలకు ఒకసారి అంతర పరాన్న జీవుల నివారణ మందులు తాగించాలి. బాహ్య పరాన్న జీవుల నివారణకు బ్యూటాక్స్ మందును, ఆరు నెలల వయసు దాటిన పిల్లల్లో ఒక్కోదానికి ఒక్కో మిల్లీ లీటరు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీని వల్ల చర్మ సంబంధిత వ్యాధులు దరిచేరవు.

టీకాలు వేయించాలి..

గొర్రె పిల్లల్లో మరణాల సంఖ్య తగ్గించాలంటే వ్యాధి నిరోధక శక్తి కోసం టీకాలు తప్పక వేయించాలి. నాల్గో నెలలో పారుడు వ్యాధి నిరోధక టీకాలు వేయాలి. ఐదో నెలలో చిటుక వ్యాధి నివారణ టీకాలు, ఆరో నెలలో బొబ్బడాల వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.

విత్తన పొట్టేళ్ల విషయంలో..

గొర్రె పిల్లల్లో మరణాల శాతం తగ్గి ఆరోగ్యంగా ఉండాలంటే మందలోని గొర్రెలు దాటించేందుకు ఉపయోగించే విత్తన పొట్టెలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండి మంచి లైంగిక శక్తి సామార్థ్యాలను కలిగి ఉండాలి. ఒకే రకపు విత్తన పొట్టేలును, అందులోనూ మందలోనే పుట్టిన వాటితో గొర్రెలను దాటించే ప్రయత్నం చేస్తే పుట్టే పిల్లలు అనారోగ్యంగా తక్కువ బరువుతో ఉండి, ఎదుగుదల సరిగా లేక చనిపోతాయి. విత్తిన పొట్టెలు పైనే 50 శాతం వరకు మంద అధారపడుతుంది.

ముదురు నారుతో దిగుబడి డౌటే

- 25 నుంచి 30 శాతం తగ్గనున్న వరి పంట దిగుబడి
- 1,18,812 హెక్టార్లకు గానూ వరిసాగు కేవలం 67,372 హెక్టార్లే



నారు తీస్తున్న రైతులు

విజయనగరం ఫోర్ట్: వరుణుడు కన్నెర్ర చేసిన కారణంగా జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ఈ ఏడాది వరి నాట్లు వేయడం ఆలస్యం అవుతోంది. దీంతో దిగుబడి తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు అందోళన చెందుతున్నారు. ఇప్పటికే నారు పోసి 50 రోజులు దాటుతుంది. కానీ ఇంకా నాట్లు పడని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 1,18,812 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు జరగాలి. కానీ ఇప్పటివరకు 67,372 హెక్టార్లలో మాత్రమే పంట వేసినట్లు తెలుస్తోంది. ఇంకా 51,440 హెక్టార్లలో రైతులు వరి నాట్లు వేయాల్సి ఉంది. జూలై, ఆగస్టు మొదటి, రెండో వారల్లో ఖరీఫ్ నాట్లు వేయాల్సి ఉన్నా వర్షాలు లేని కారణంగా ఆగస్టు నెలాఖరు కావస్తున్నా సాగు జరగని పరిస్థితి ఉంది. ఇప్పుడు చిన్నచిన్న వర్షాలు కురుస్తున్నా గుంతలు, చెరువుల్లో సగం నీరు కూడా నిండని పరిస్థితి నెలకొంది.

నారు వేసిన 21 రోజుల్లో నాట్లు వేయాలి..

నారు పోసిన 21 రోజులు లోపు ఉభాలు వేస్తే మంచి దిగుబడి వస్తుంది. తర్వాత ఉడుపులు చేస్తే దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు నారు పోసి 50 నుంచి 55 రోజులు కావస్తోంది. ఇదే నారు ఉడిస్తే 25 నుంచి 30 శాతం దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. మరో పది రోజులు ఆలస్యం అయితే 50 నుంచి 60 శాతం దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలి..

ముదురు నారు ఉడిస్తే దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే 50 రోజులు దాటింది కనుక రైతులు ఉభాలను దగ్గర దగ్గరగా వేసుకోవాలి. నారు సరిపోకపోతే స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలి.

– డాక్టర్ కె.లక్ష్మణ్,
ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్.

అందరికీ ఆమోదయోగ్యమైన రూల్స్ ఉండాలి

పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా నూతన ఉపాధ్యాయ సర్వీసు రూల్స్‌ను రూపొందించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డ్రాఫ్ట్ సర్వీసు రూల్స్‌ను ఈ నెల 29 నాటికి వెబ్‌సైట్‌లో పెడతామని సర్వీసు రూల్స్ కమిటీ ప్రకటించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ సర్వీసు రూల్స్‌పై అన్ని ఉపాధ్యాయ సంఘాలు, యాజమాన్యాల టీచర్లు తెలిపిన అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని వాటిని పారదర్శకంగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని సామల కోరారు. వివిధ యాజమాన్యాల టీచరన్లు ఏకీకృత సర్వీసు రూల్స్‌లో చేర్చాలని గిరిజన సంక్షేమ టీచర్లు కోరుతుండగా, మున్సిపల్ టీచర్లు కొంతమంది చేర్చవద్దని తమ అభిప్రాయాలను చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో సర్వీసు రూల్స్ కమిటీ విస్తృతంగా ఆలోచించి అందరికీ న్యాయం జరిగేలా నూతన సర్వీస్ రూల్స్‌ను రూపొందించాల్సిన బాధ్యత ఉందన్నారు. దసరా సెలవుల్లో నూతన నిబంధనలు అమలు చేసి టీచర్లకు పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు.

ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంల పదోన్నతుల నిలుపుదల సరికాదు..

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పదవీ విరమణ వల్ల ఏర్పడిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంల ఖాళీ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సామల డిమాండ్ చేశారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం పోస్టులను మినహాయించి మిగతా అన్ని క్యాడర్లకు పదోన్నతులు కల్పించడం సరికాదన్నారు.

ఉద్యానవన కాలేజీని సందర్శించనున్న మంత్రులు

గరుగుబిల్లి (కురుపాం): గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర సమీపంలోని ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కాలేజీని సోమవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు, రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు సందర్శించనున్నట్లు అధికార వర్గాల సమాచారం. కళాశాలలో జరిగే సంకల్ప్ సిద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వీరు ఇక్కడకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఎంసెట్ – 2017లో ర్యాంకులు పొంది కాలేజీలో చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో అవగాహన సమావేశాలు సోమ, మంగళవారాల్లో నిర్వహించనున్నట్లు అసోసియేట్ డీన్ బి.ప్రసన్నకుమార్ పేర్కొన్నారు.

బడి.. మరుగు కొరవడి

- పనులు మంజూరైనా నిధులు విడుదల చేయని వైనం
- పాఠశాలల్లో కరువైన మరుగుదొడ్లు, మౌలికవసతులు
- ఎన్నాళ్లీ అవస్థలు అంటూ విద్యార్థుల ఆవేదన

పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో సర్కారు బడుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. విద్యార్థులు సరైన సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా మౌలిక వసతులు కల్పిస్తున్నాం.. విద్యార్థులు విద్యాబోధనకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి అని పాలకులు, అధికారులు, ఉపాధ్యాయులు వీధుల్లో ఊదరగొడుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. సరికదా ఆచరణకు వచ్చేసరికి వెనకడుగు వేస్తున్నారు.


మరుగుదొడ్డి పాడైపోయి నిరుపయోగంగా ఉన్న దృశ్యం


ఉన్నత పాఠశాలలో నీటి సదుపాయం లేకపోవడంతో శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్డి


ప్రాథమిక పాఠశాలలో చెట్లకింద పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

రామభద్రపురం: 2016–17 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఏడబ్ల్యూపీ కింద పాఠశాలలకు అదనపు గదులు, మరుగుదొడ్లు, పాఠశాల మరమ్మతులు వంటి పనులు మంజూరు చేసింది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలల అదనపు తరగతిగదుల నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ.7 లక్షల 50 వేలు చొప్పున్న 42, పట్టణ ప్రాంతాలలో ఒక్కొక్క తరగతి గది నిర్మాణానికి రూ.8 లక్షల 50 వేలు చొప్పున 02కి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 40 శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా కింద 60 శాతం నిధులు విడుదల చేయాలి. కానీ ప్రభుత్వాలు మరచిపోయాయో, నిర్లక్ష్యమో గానీ పనులు మంజూరు చేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ నిధులు విడుదల కాలేదు. దీంతో పాఠశాలల్లోని విద్యార్థులు సరైన సౌకర్యాలకు ఆమడదూరంలో ఉంటున్నారు. తాగునీరు, తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్ల కొరత వేధిస్తోంది. గత్యంతరం లేక ఉపాధ్యాయులు చెట్ల కింద పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులు మూత్ర, మలవిసర్జనలకు బయటకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. పలు పాఠశాలల్లో గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అధికంగా విద్యార్థులున్న పాఠశాలలకు వర్షం వస్తే సెలవులు ప్రకటించే పరిస్థితులు ఉన్నాయి.

ఉదాహరణకు రామభద్రపురం ఉన్నత పాఠశాలలో 1031 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో బాలురు 557 మంది, బాలికలు 474 మంది ఉన్నారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్ల నిర్మాణం జరగడంలేదు. ఈ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారన్న ఉద్దేశంతో బాలురకు, బాలికలకు ఒక్కొక్కటి చొప్పున రెండు అదనపు మరుగుదొడ్లు మంజూరు చేసింది. కానీ ఇప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణాలు కాలేదు. గతంలో చాలీచాలని మరుగుదొడ్లు నిర్మించగా అవి నిరుపయోగంగా మారాయి. వీటికి నీరు సరఫరా కనెక్షన్ లేకపోవడంతో నిర్వహణ కరువై బాలికలు మూత్ర మలవిసర్జనలకు నానా ఇబ్బందులు పడగా, బాలురు ఆరు బయటకు వెళ్లవలసిన పరిస్థితి దాపురించింది. ఉన్న మరుగుదొడ్లు చాలక, బహిరంగ ప్రదేశాలకు వెళ్లలేక చాలా మంది విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లు చాలక కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లవలసి వస్తోందని ఆడపిల్లలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మంజూరు చేసిన అదనపు పనులకు నిధులు విడుదల చేసి నిర్మాణాలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం...



చాలీ చాలని మరుగుదొడ్లతో ఇబ్బందులు పడుతున్నాం. లీజర్ అవర్లో అంత మందీ ఒకే సారి మరుగుకు వెళ్లడంతో ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి అదనపు మరుగుదొడ్లు నిర్మిస్తే మంచింది.

ఎం శారద, విద్యార్థిని ఉన్నత పాఠశాల, రామభద్రపురం

ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది...



పాఠశాలలో రెండు మరుగుదొడ్లు ఉండగా అందులో ఒకటి మరమ్మతుకు గురవడమే కాకుండా వాడకానికి నీటి సదుపాయం లేదు. దాంతో మూత్ర విసర్జనకు బయటకు వెళ్లాల్సి వస్తోంది. ఎక్కువ మంది మగపిల్లలకు ఒక మూత్రశాల చాలక ఇబ్బంది పడుతున్నాం.

యశోదకృష్ణ, విద్యార్థి, ఉన్నత పాఠశాల, రామభద్రపురం

అవస్థలు పడుతున్నారు...



విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. వసతులు కల్పించాలంటే నిధులు విడుదల తక్షణ అవసరం. ఈ నిధులు విడుదల ఇంకా జాప్యం జరిగితే విద్యార్థులకు ఇబ్బందులు తప్పవన్నది వాస్తవం.

శంకరరావు, హెచ్‌ఎం, ఉన్నత పాఠశాల, రామభద్రపురం

నిధులు విడుదల కాలేదు...



పనులు మంజూరయ్యాయి కానీ నిధులు విడుదల కాలేదు. దాని వల్ల పనుల్లో పురోగతి లేదు. నిధులు విడుదలైన వెంటనే నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

ఎస్ మునిశేఖర్, ఎస్ఎస్ఏ ఈఈ, విజయనగరం

వచ్చేనెల 15న జాతీయ శిష్టకరణ సంఘం ఓబీసీ సభ

విజయనగరం అర్బన్: శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల 15న విశాఖపట్నంలో నిర్వహించే జాతీయ స్థాయి ఓబీసీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సంఘ జిల్లా కమిటీ విజయనగరంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిష్టకరణ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ నిర్వహించే సమావేశంలో ఓబీసీ సౌకర్యాలపై సమీక్షిస్తామని తెలిపారు. ఓబీసీ వల్ల కేంద్ర ప్రభుత్వంలో లభించే అవకాశాలు, సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. సమావేశంలో సంఘ ఓబీసీ విభాగం కన్వీనర్ ఎం.సింహగిరి, జి.జయబాబు, సంఘ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎంపీ తిరుపతిరావు, కార్యదర్శి గౌరీశ్వరరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

తీర్పును అమలు చేయాల్సిందే

విజయనగరం అర్బన్: విద్యారంగంలో వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ఇస్తున్న తీర్పులు ఏ స్థాయి న్యాయస్థానాలవైనా జిల్లా అధికారులు పాటించాల్సిందేనని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు అన్నారు. విద్యారంగంలో 1978 – 1981 మధ్య నియమించిన సెకండరీ గ్రేడ్ టీచర్లకు సంబంధించిన పలు అంశాలపై ఆంధ్రప్రదేశ్ ఎడ్మినస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులపై సమీక్ష సమావేశాన్ని స్థానిక జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు సందర్భాలు అంశాలపై వివిధ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు పాటించడం లేదేని ఆరోపించారు. ఈ అంశంపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని దాన్ని పాటించాలన్నారు.

కేంద్ర మంత్రి దత్తత గ్రామంలోనే పశువధ

విజయనగరం కంటోన్మెంట్: కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు దత్తత గ్రామమైన నెల్లిమర్ల మండలం సారిపల్లిలో అక్రమ పశురవాణా, పశువధ నిర్వహించడం బాధాకరమణి గోవులు జంతువుల సంరక్షణ సంఘం అధ్యక్షుడు సూర్యారామ్ విమర్శించారు. ఆదివారం సంఘ కార్యవర్గం విలేకర్లతో మాట్లాడుతూ సారిపల్లి గ్రామం ఆధ్యాత్మికంగా ఆశ్రమాలు, భక్తి సంప్రదాయాలతో ఉంటుందనీ అటువంటి గ్రామంలో కొంత మంది అక్రమ కబేళా నిర్వహిస్తున్నారన్నారు. విజయనగరంలో కబేళాలు మూతపడిన తరువాత పశుమాంసం సారిపల్లినుంచి విజయనగరం పట్టణానికి తరలిస్తున్నారన్నారు. మరో గోసంరక్షణ సంస్థకు చెందిన నాయకులే ఈ సరఫరాను దగ్గరుండి చేయిస్తున్నట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పోలీసులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్యదర్శి మద్దిల సోంబాబు, పనస బంగార్రాజు, శ్రీమాన్ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యారామ్

ఆర్టీసీ కార్గో సేవలను ఆదరించాలి

- ఆర్టీసీ నెక్ ఆర్ఎం అప్పన్న

విజయనగరం అర్బన్: ఆర్టీసీ రవాణా సేవల మాదిరిగానే వస్తురవాణా(కార్గో) సేవలను కూడా ప్రయాణికులు ఆదరించాలని ఆర్టీసీ నెక్ ఆర్ఎం పి.అప్పన్న పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ కార్గో సేవల లోడింగ్ అన్‌లోడింగ్ షెడ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు సంస్థతో పెట్టుకున్న ఒప్పందం మేరకు ఏఎన్ఎల్ అనే కొరియర్ సంస్థ ద్వారా ప్రయాణికుల వస్తురవాణ సేవలను నిర్వహించామని, అయితే ఈ విధానాన్ని యాజమాన్యం రద్దు చేసిందన్నారు. ఆదాయ మార్గాలను పెంచుకునే దిశగా వస్తురవాణా వ్యవస్థనుకూడా సంస్థే నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఏడాదిగా ఏఎన్ఎల్ సంస్థతోపాటు సమాంతరంగా నిర్వహించి తాజాగా పూర్తి స్థాయిలో సేవలను అందించడానికి సిద్ధమయ్యామని తెలిపారు. నెక్ పరిధిలోని తొమ్మిది డిపోల పరిధిలో లోడింగ్, అన్‌లోడింగ్ షెడ్‌లను ప్రారంభించామని తెలిపారు. అనంతరం సంస్థలో పనిచేస్తున్న వివిధ కేడర్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ పురోభివృద్ధికి కార్గో సేవల్లో కూడా సంతృప్తిగా పనిచేసి ప్రయాణికులకు సేవలందిస్తామని ప్రతిన పూనారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం ఎన్‌వీ వరప్రసాద్, డిపో మేనేజర్ ఎన్ వీఎస్‌వేణుగోపాల్, యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్ఎం అప్పన్న

జీఎస్‌టీతో పన్నుల భారం

గుమ్మలక్ష్మీపురం: వ్యాపారుల పాలిట గుదిబండగా జీఎస్టీ మారిందని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం నాయకులు కోలక లక్ష్మణమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న వర్తక సంఘం కార్యాలయంలో వర్తక సంఘం సభ్యులతో జీఎస్‌టీపై సీపీఎం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, ఆహార వస్తువులకు పన్ను మినహాయింపు ఉంటుందని ప్రభుత్వం చెప్పుకొచ్చినప్పటికీ వాటి ధరలు తగ్గలేదన్నారు. హోటల్‌లోని టిఫిన్ నుంచి బట్టల వరకు 5 నుంచి 28 శాతం వరకు జీఎస్‌టీ విధించారన్నారు. జీఎస్‌టీ వల్ల చిరు వ్యాపారులు, చిన్న పరిశ్రమలు నిర్వహించేవారంతా భారంతో మగ్గిపోతున్నారని, ప్రభుత్వం స్పందించి జీఎస్‌టీ మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వర్తక సంఘం అధ్యక్షుడు బి.ఆనందరావు, నాయకులు కింతలి వెంకటరావు, రాంప్రసాద్, సీపీఎం నాయకులు కోలక అవినాష్, మండంగి రమణ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటు బాధితులకు రూ. 10 లక్షలు పరిహారం ఇవ్వాలి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు డిమాండ్

లక్కవరపుకోట, జామి: పిడుగుపాటుకు బలై కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ. 10లక్షలు పరిహారం అందజేసి ఆదుకోవాలని జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు డిమాండ్ చేశారు. లక్కవరపుకోట మండలంలోని ఖాసాపేట గ్రామంలో పిడుగుపాటుకు బలైన బి.ఎర్నాయుడు కుటుంబాన్ని, జామి మండలం కలగాడ గ్రామంలో శనివారం పిడుగుపడి మృతిచెందిన బాదిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో గత 10 రోజుల వ్యవధిలో ఏడుగురు రైతులు, రైతుకూలీలు పిడుగులకు బలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోయి అనాథలుగా మిగిలిన వీరి కుటుంబాలను 10 లక్షల రూపాయలు పరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, సిఐటియూ లక్కవరపుకోట మండల అధ్యక్షులు తరిణి వెంకటరమణ(బొట్లు బ్రహ్మాం)తదితరులు పాల్గొన్నారు.


ఎర్నాయుడు కుటుంబానికి సానుభూతి తెలుపుతున్న రాంబాబు

విజయనగరం జిల్లా ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం దక్కింది. బోధనా నైపుణ్యానికి గుర్తింపు లభించింది. కళారూపాలతో పాఠ్యాంశాలను బోధిస్తూ.. విద్యార్థులను ఆకర్షిస్తూ.. పాటలతో సమాజాన్ని జాగృతం చేయడంలో 'గురువు' పాత్ర పోషిస్తున్న శంకరరావును జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఈ అవార్డుకు రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపిక కాగా అందులో మన జిల్లా నుంచి శంకరరావు ఎంపిక కావడం ఆనందదాయకం.

విజయనగరం అర్బన్:

ఆయన కలం పడితే అమృత పదాలొస్తాయి. పాఠ్యాంశాలపై గేయాలు రాసినా.. ప్రకృతి ప్రాధాన్యతను చెప్పే రూపకాలు రచించినా ఆయనకు సరిలేరనిపిస్తారు. గళం విప్పితే మాధుర్యస్వరం వినిపిస్తుంది. కళ కోసం కళ కాదని.. ప్రజల కోసమని.. ప్రజల్ని చైతన్యవంతులను చేయడాకని.. ఇదే లక్ష్యంగా పెట్టుకొని ప్రకృతి ప్రాధాన్యతను వివిధ కళారూపాలతో చెప్పి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సంపాదించుకుంటున్నారు. మరోవైపు వినూత్న శైలిలో బోధన సాగిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో జాతీయ స్థాయి అవార్డుల ఖ్యాతి గడించారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆయన పేరు బొంతల కోటి శంకరరావు. విజయనగరం జిల్లా గజపతినగరం మండలం, గంగచోళ్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ కేడర్ విభాగంలో రాష్ట్రానికి కేటాయించిన మూడింటిలో శంకరరావు ఉన్నారు. వచ్చేనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం నాడు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.



సంగీత సామాగ్రితో పాఠ్యాంశాలను బోధిస్తున్న శంకరరావు

పాఠ్యాంశాలను పాటలుగా మలచి...

- కళా రూపాల్లో పాఠ్యాంశాల బోధన
- ప్రకృతి మిత్ర 'బొంతల కోటి'కి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
- ఐక్యరాజ్య సమితితో గుర్తింపు
- రాష్ట్రంలో అవార్డుకు ఎంపికైన ముగ్గురిలో శంకరరావు ఒకరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయలోకం
- వచ్చేనెల 5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రదానం

కళారూపాలతో బోధన ఆయన ప్రత్యేకత

పాఠ్యాంశాలను కళారూపాలతో బోధనలు అందిస్తున్న తొలి ఉపాధ్యాయుడు శంకరరావు. జానపద కళారూపాలు, పాట, నృత్యం, కోలాటం, బుర్రకథ, వీధినాటకం, ఏక పాత్రాభినయాలతో 6 నుంచి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించి, అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించారు. స్వయంగా హార్మోనియం, కీ బోర్డు, గిటార్ వంటి వాయిద్య పరికరాలు పలికించి, ఆట, పాటలతో ఆనందకర వాతావరణంలో పాఠ్యాంశాలు బోధించి బడి అంటే భయాన్ని పోగొట్టి విద్యారంగంలో వినూత్న పోకడలకు నాంది పలికారు.

పాఠ్యపుస్తక రచయితగా...

విద్యారంగంలో వినూత్న పోకడలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తక రచయితగా పాల్గొని కళారూపాల పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టారు. దీనికి ఉత్తమ పాఠ్యపుస్తక రచయితగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ఇచ్చింది. ఉపాధ్యాయుల బోధనా శైలిపై కరదీపికలను రూపొందించి జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి 20వేల మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.



ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి సత్కారం పొందుతున్న శంకరరావు

సామాజిక సేవల్లో ముందంజ

సమాజ రుగ్మతలపై అనేక కళాయాత్రలను చేపట్టారు. కోమటిపల్లి, దానపేట, పోరలి గ్రామాలలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేసి ఫలితాలను సాధించారు. నాలుగు మండలాలలో 2000 పొదుపు డ్వాక్రా సంఘాలను ఏర్పరచి, ఆ మహిళలకు మద్యపాన నిషేధం, మూఢ నమ్మకాల అనర్థాలపై చైతన్యం కలిగించారు. అధికజనాభా, ప్లాస్టిక్ అనర్థాలు తదితర రుగ్మతలపై కళారూపాలు, పాటలతో ప్రచారం చేశారు.

ఆలోచింపచేసిన సీడీలోని అంశాలు

- అంతరించిపోతున్న పంటలు, కనుమరుగవుతున్న పక్షులు, జంతువులు, సమస్త జీవరాశులను కాపాడుకోవాలని, జీవావరణ, పర్యావరణ పరిరక్షణకు సమతుల్యత అవసరమంటూ కళారూపకం ప్రదర్శన..
- నింగి, నేల, నీరు, వాయువులు, కాలుష్య కారకాలతో దెబ్బతింటే, ఇది మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతోందని చెబుతూ ప్రత్యేక నాటిక..
- పర్యావరణ పరిరక్షణతోనే జీవవైవిధ్యం వికస్తుందని జీవవైవిధ్య పరిరక్షణకు అందరూ కంకణబద్ధులై కదలాలని 'వందేమాతరమంటూ...' చైతన్య గీతం..
- ఆచారాలు, సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు, జీవనశైలి కనుమరుగవ్వడం వల్ల కలిగే జీవవైవిధ్య వినాశనాన్ని 'మనపల్లె పాతకాల పద్ధతులు' అంటూ కోలాటం ప్రక్రియ..
- అంతరిస్తున్న జీవకోటికి మానవుని దుశ్చర్యల నుంచి రక్షణ కల్పించమని ప్రాధేయపడే హృదయ విదారమైన అంశాలను పొందుపరుస్తూ 'కన్న తల్లి .. ఓ నేలమ్మ.. మాకు కంటి మీద మాకు కునుకులేదమ్మా..' అంటూ నృత్య రూపకం..
- ప్రపంచానికి మార్గదర్శకత్వం మన జీవవైవిధ్యమని చెప్పే. పిల్లి నుంచి పులి వరకు, తులసి మొక్క నుంచి ఊడల మర్రి వరకూ, పిచ్చుక నుంచి సైబీరియన్ పక్షుల వరకూ వికసిస్తుంది మన దేశం. కళకళలాడే పూలు, వాటిపై విగిసిపడే తుమ్మెదలు అంటూ ప్రకృతి సౌందర్యాన్ని వివరిస్తూ 'ఓయ్ చమకచమ.. చమక చమ..' అంటూ జానపద గీతాలు..
- అభివృద్ధి ముసుగులో మనిషి చేస్తున్న దుశ్చర్యలతో జీవకోటి కోర్టులో మనిషే మొదటి ముద్దాయంటూ, మన చర్యలను ఆపాలంటూ 'మార్పుకోసం' బుర్రకథ...
- వ్యవసాయంలో వాడే క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువుల వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ, సంప్రదాయ పంటల ప్రాధాన్యతను వివరిస్తూ 'రామునా సెందినాలే. . 'గుణపాఠమే మేం చెబుతాం...' అంటూ బృంద నృత్యాన్ని సీడీలో పొందుపరిచారు.

ఐక్యరాజ్య సమితిలో గుర్తింపు..

జీవ వైవిధ్యం-పర్యావరణంపై శంకరరావు రూపొందించిన రూపకాలు ఐక్యరాజ్య సమితి (యూఎన్ఓ) గుర్తింపుతో పాటు 192 దేశాలకు చెందిన ప్రపంచ మేధావులను ఆకర్షించాయి. ఆ సదస్సులో 19 రోజుల పాటు ఆయన పాటలను 'ప్రకృతి మిత్ర'లోని కళారూపాలుగా మలిచి వివిధ భాషలలో ప్రదర్శించారు. ఆయా రూపాలను వారి దేశాల మాతృభాషలో తర్జుమా చేసి వాడటానికి ముందుకు వచ్చారు. మన దేశం తరపున మన రాష్ట్ర జానపద కళారూపాలు జోడిస్తూ, జీవవైవిధ్యంపై కళారూపాల 'ప్రకృతి మిత్ర' సీడీని సదస్సులో ప్రదర్శించిన ఘనత ఆయనకే దక్కింది. మాతృభాషా పదాల తీపిదనాన్నిస్తూ.. స్వీయ స్వర మధురగానం అందించారు. జీవవైవిధ్య సదస్సులో శంకరరావు స్వీయ గానాలాపన చేయడమే కాకుండా హైదరాబాద్‌లో గల 150 మంది విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రపంచదేశాల ప్రతినిధుల ముందు ప్రదర్శించే అరుదైన అవకాశం పొందారు. భారతదేశ ఘన కీర్తిని సదస్సులో ఎలుగెత్తి చాటారు.

ప్రకృతి మిత్ర సీడీ రూపకల్పన

ప్రకృతి మిత్ర సీ.డీ.లో పాటల నృత్య బృంద గానం, కోలాటం, తప్పెటగుళ్లు, బుర్రకథ, బృందనృత్యం మొదలగు జానపద కళలకు ఉన్న ప్రాధాన్యంపై జీవవైవిధ్య చైతన్య అంశాలు పొందుపరిచారు.

శంకరావు గురించి...



బొంతల కోటి శంకరరావు

బొంతలకోటి శంకరరావుది బొబ్బిలి మండలంలోని కోమటిపల్లి గ్రామం. భాగవతార్ బొంతలకోటి శంకరరావు, పార్వతమ్మలు తల్లిదండ్రులు. ఆయన ఇప్పటివరకు రెండు వేల పాటలు రాశారు. 30 బుర్రకథలు, 20 నాటికలు, 20 కథానికలు రచించారు. తన రచనా గానంతో వివిధ సామాజిక సమస్యలపై 10 పుస్తకాలు ప్రచురించారు. 11 కళారూపాల సీడీలను రూపొందించారు. ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహిస్తూ పాటలు, కళారూపాలు, సంగీతం, వాయిద్య పరికరాలతో ఆరు నుంచి 10 తరగతుల వరకూ గల సాంఘికశాస్త్ర పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. పాటలతో పాఠాలు, కళారూపాలతో విద్యాబోధన దేశంలో ప్రప్రథమంగా రూపొందించి, మేధావుల ప్రశంసలు అందుకున్నారు. జీవ వైవిధ్యంపై 70 పాటలు, ఐదు బుర్రకథలు, రెండు నాటికలు రచించారు. ర్యాగింగ్ నిర్మూలనపై తయారుచేసిన 'మనోపదం' సీడీ దేశవ్యాప్తంగా ప్రాచుర్యంపొందింది.

అందుకున్న అవార్డులు.. పురస్కారాలు..

ముంబయి ఎస్ఎన్‌డీటీ ఉమెన్స్ యూనివర్సిటీ నుంచి రాష్ట్రపతి అవార్డు, కామన్వెల్త్ దేశాల అంతర్జాతీయ అవార్డు, సాక్షరభారత్ జాతీయ పురస్కారం, ఐక్యరాజ్య సమితి జీవవైవిధ్య అంతర్జాతీయ అవార్డు, లీడ్ ఇండియా జాతీయ పురస్కారం, బాల సాహిత్య పురస్కారం, సేషన్ గ్రీన్ టీచర్ అవార్డు, ఉత్తమ రచయిత అవార్డు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ జాతీయ అవార్డులు అందుకున్నారు.

మనిషిని మనిషిగా చూపించేదే 'కన్యాశుల్కం'



ఆడపిల్లలను అంగడి సరుకులా సంతలో అమ్మడం.. బాల్య వివాహాలు, వేశ్యవృత్తి, న్యాయస్థానాల తీరు తెన్నులు, భర్త చనిపోయిన భార్యల దుర్భర జీవితాలు, అమాయకులను నమ్మించి మోసం చేసే తీరును కళ్లకు కట్టినట్టు చూపించేదే కన్యాశుల్కం నాటకం. విభిన్న పాత్రల సమాహారం. నాటి సమాజాన్ని జాగృతం చేసేందుకు మహాకవి గురజాడ అప్పారావు రచించిన నాటకం ప్రదర్శించి 125 ఏళ్లు పూర్తయింది. జాతీయ ఉత్సవాలకు విజయనగరం ముస్తాబైంది. గురజాడ స్వగృహంలో సోమవారం ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా నాటకం తీరు తెన్నులు, గురజాడను కదిలించిన నాటి అంశాలను ఓ సారి గుర్తుచేసుకుందాం.

- గురజాడ పాత్రలు సజీవ సాక్ష్యాలు
- గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు నేడు
- గురజాడ విగ్రహం నుంచి స్మారకభవనం వరకూ ర్యాలీ
- రజత ఫలకం, ఉత్సవ సావనీర్ ఆవిష్కరణ
- హాజరుకానున్న ఇన్‌చార్జి మంత్రి

విజయనగరం టౌన్: మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటకం కన్యాశుల్కం. 1892లో తొలిసారిగా గురజాడ స్నేహితులు గోమటం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ హైస్కూల్‌లో తొలి ప్రదర్శన నిర్వహించారు. 1992లో డాక్టర్ డి.వై సంపత్ కుమార్ కన్వీనరుగా వందేళ్ల కన్యాశుల్కం ఉత్సవాలను స్థానిక ఎమ్.ఆర్.కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. అప్పుడు తొమ్మిది గంటల పాటు సంపూర్ణ కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించారు. 2017 ఆగస్టు నెలతో 125 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ జాతీయ ఉత్సవాలను నిర్వహిస్తోంది.


గురజాడ మునిమనవడు ప్రసాద్





అజరామరం కన్యాశుల్కం

కన్యాశుల్కం నేటికి 125 ఏళ్లు పూర్తిచేసుకున్నప్పటికీ అందులోని ప్రతీ అంశం నేటి సమకాలీన అంశాలతో ముడిపడే ఉంది. ఆడ పిల్లలను డబ్బులకు సంతలో పశువులను అమ్మినట్లు అమ్మేవారు. దీనిని నిర్మూలించేందుకు ఆనందగజపతిరాజు చట్టం తేవాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు. ఆనందగజపతిరాజు ప్రేరణతో గురజాడ కన్యాశుల్కాన్ని సృష్టించారు. సుమారు 40కి పైగా పాత్రలతో కన్యాశుల్కంలోని ప్రతీ అంశాన్ని సమాజ మార్పునకు, కొత్త ఆలోచనలు మనిషిలో రావాలని, మనిషిని మనిషిగా చూడాలని, గురజాడ తన పాత్రలకు జీవం పోశారు. నాడు డబ్బులకు ఆడపిల్లలను కొనుగోలు చేసేవారు. ఇప్పుడు డబ్బిచ్చి పెళ్లి కొడుకులను కొనుక్కుంటున్నారు. నాడు కన్యాశుల్కం. నేడు వరశుల్కం నడుస్తోంది. బాల్య వివాహాలను అరికట్టడం, వేశ్యవృత్తి నిర్మూలన, న్యాయస్థానాల్లో తీరుతెన్నులు, భర్త చనిపోతే భార్యలు పడే బాధలను కళ్లకు కట్టినట్లు తను సృష్టించిన పాత్రలతో చూపించారు గురజాడ.


గురజాడ చదివిన శ్రీమద్భాగవతం


గురజాడ వాడిన కుర్చీ, టేబుల్





భాగవతంపై గురజాడ రాసుకున్న పేరు


లుబ్దవధాన్లు పాత్ర సుబ్బారావును అభినందిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు


గిరీశం పాత్రధారి ఎఎన్ఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న చిప్పాడ నరసింహమూర్తి


ఎబి.సుబ్బారావు, లుబ్ధవధాన్లు పాత్రధారి, విజయనగరం

17 ఏళ్లుగా లుబ్దవధానులు పాత్ర పోషిస్తున్నా

కన్యాశుల్కంలో లుబ్దవధాన్లు పాత్ర చుట్టూనే అన్ని పాత్రలు తిరుగుతుంటాయి. 17 ఏళ్లుగా లుబ్దవధాన్లు పాత్రను పోషిస్తున్నాను. సినీనటులు జె.వి.రమణమూర్తి, సోమయాజులు బృందం కన్యాశుల్కం నాటకాన్ని విశేష ప్రచారంలోకి తీసుకువచ్చారు. నవయువ ఆర్ట్స్ కిశోర్ దర్శకత్వంలో తొమ్మిది గంటల పాటు అంధ్రదేశంలో పలు ప్రదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. కన్యాశుల్కం నాటకం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను పూర్తిస్థాయిలో గురజాడ తన జీవితమంతా గడిపిన విజయనగరంలో చేయకపోవడం విచారకరం.

–ఎ.బి.సుబ్బారావు,
లుబ్ధవధాన్లు పాత్రధారి, విజయనగరం

చుట్ట కాల్చడం కోసం ఆపసోపాలు పడ్డా

కన్యాశుల్కం నాటకంలో గిరీశం పాత్ర ఎంతో వైవిద్యమైనది. స్వతహాగా చుట్ట అలవాటు లేదు. నాటకం రక్తికట్టించాలంటే ఆ పాత్రకు చుట్టే ప్రధానం. అందుకోసం ఆపసోపాలు పడ్డాను. గిరీశం పాత్రకు చా.సో, రమణయ్య మాస్టారు, డాక్టర్ ఎ.గోపాలరావు, మానాప్రగడ, కె.సత్యనారాయణ వంటి వారెందరో పలు రకాల సూచనలు, సలహాలు అందించేవారు. 1988 నుంచి గిరీశం పాత్రధారిగా కన్యాశుల్కంలో పాత్ర పోషిస్తున్నాను. లైట్స్ ఆన్ అండ్ ఆఫ్‌లో తొమ్మిది గంటల పాటూ రికార్డు కోసం చేసిన ప్రదర్శనలో నేను పాల్గొనడం నా అదృష్టం. కళాకారులకు తగినంత గుర్తింపు లేదు. ఎందరో నాలానే బాధపడుతున్నారు. ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఉత్సవాలు నిర్వహించేటప్పుడైనా సమాచారం అందిస్తే ఎంతో బావుంటుంది. **–చిప్పాడ నరసింహమూర్తి,**
గిరీశం పాత్రధారి, రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి

పాత్రల తీరు అనన్యసామాన్యం

'ఎప్పటికెయ్యద ప్రస్తుత.. అప్పటి కామాటలాడి' అన్న విధంగా గిరీశం పాత్రను అబద్దాలే ఆయువుపట్టుగా ఏ ఎండకు, ఆ గొడుగు పడుతూ పబ్బం గడిపే పాత్రలో చక్కగా చూపించారు. బుచ్చమ్మను లేవదీసుకుని వెళ్లేందుకు పథకం పన్నుతాడు. అది నెరవేరదు. నాటకానికి ప్రతినాయడుకు గిరీశం. నాటకంలో మధురవాణి ప్రధాన పాత్ర అత్యద్భుతం. సంస్కారం , మానవత్వం ఆమె ఆభరణాలు. అగ్నిహోత్రవధానులు రెండో కుమార్తె సుబ్బి పెళ్లి తప్పించడంతో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మధురవాణి నాటకానికి మణిపూస. ఒకే సమస్యతో బాధపడుతున్న ముగ్గురు మహిళలను మూడు విభిన్న కోణాల్లో గురజాడ సృష్టించారు. బుచ్చమ్మ అమాయకురాలు. ప్రపంచ జ్ఞానం లేనిది. మీనాక్షి రామప్ప పంతులు మాయలో పడుతుంది. పెళ్లి చేసుకుంటాడని నమ్ముతుంది. అంధ విశ్వాసాలను ఎదురించే ధీరురాలిగా సృష్టించారు గురజాడ. పూటకూలమ్మ పాత్ర గిరీశంతో కలిసి ఉంటుంది. వీటితో పాటూ లుబ్దావధానులు, కరటకశాస్త్రి, రామప్పపంతులు, సౌజన్యారావు పంతులు ఇలా ప్రతీ పాత్ర ఓ అద్భుతమని చెప్పుకోవచ్చు. అందుకే ప్రపంచంలోనే కన్యాశుల్కం గుర్తింపు పొందింది.

నేటి కార్యక్రమాల వివరాలిలా..

జిల్లా సాంస్కృతిక మండలి సహకారంతో సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక సత్య లాడ్జి నుంచి గురజాడ స్మారక భవనం వరకూ ప్రదర్శన నిర్వహిస్తారు. గురజాడ విగ్రహానికి ప్రముఖులు నివాళులర్పించిన అనంతరం ర్యాలీ మొదలవుతుంది. ర్యాలీలో పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు, విద్యార్థులు పాల్గొంటున్నారు. అనంతరం 11 గంటలకు గురజాడ స్మారక భవనంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు గుర్తుగా రజత ఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. అదే భవనంలో కన్యాశుల్కం జాతీయ ఉత్సవాలపై రూపొందించిన సావనీర్‌ను ప్రముఖులు ఆవిష్కరిస్తారు. కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ విజయభాస్కర్, జేసీ శ్రీకేష్ బి.లత్కర్, మొజాయిక్ సాహిత్య సంస్థ ప్రతినిధి రామతీర్థ తదితరులు పాల్గొనన్నారు. కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని జిల్లా, పట్టణంలోని సాహితీవేత్తలు, రచయితలు, కళాకారులు, గురజాడ అభిమానులు, పట్టణ ప్రజలంతా కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ వివేక్ యాదవ్ కోరారు.

చిత్రాల్లో కన్యాశుల్కం..


విజయనగరం టౌన్: నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ వెంకట అప్పారావు సృష్టించిన కన్యాశుల్కం నాటకంలోని ప్రధాన ఘట్టాలను పట్టణానికి చెందిన చిత్రకారిణి, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత సిరిపురపు ప్రవల్లికా నారాయణ్ తన కుంచెతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చిత్రాల్లో నాటకాన్ని స్ఫురింపజేశారు.


మధురవాణితో గిరీశం ముచ్చట్లు


మధురవాణి, బుచ్చెమ్మ సన్నివేశం


ప్రవల్లికా నారాయణ్

కొలిస్తే కోవిల్లోనే కాల్చాలోయ్ అంటూ చుట్ట గురించి వివరిస్తున్న గిరీశం


కన్యాశుల్కం నాటకంలో ఓ సన్నివేశం

సౌమ్యకు జాతీయ అవార్డు


సౌమ్య తెలికిచర్ల

విజయనగరం టౌన్ : ఆటా ఇండియా, తానా ఇండియాలు సంయుక్తంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని నాట్య విభాగంలో ప్రదానం చేసే జాతీయ అవార్డుకు జిల్లాకు చెందిన అమృత శ్రీ వర్షిణి సంగీత, నృత్య కళాశాల కార్యదర్శి, ఉపాధ్యాయురాలు సౌమ్య తెలికిచర్ల ఎంపికయ్యారు. ఈ విషయాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 8న భద్రాచలంలో అవార్డు ప్రధానం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన అవార్డుకు సౌమ్యను ఎంపిక చేసిన ఆటా ఇండియా అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

మయూరీ నృత్యాలయకు ప్రశంసలు


శ్రీదేవిని సత్కరిస్తున్న వేదాంతం రామలింగశాస్త్రి తదితరులు

విజయనగరం టౌన్: ఆగస్టు 26న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ వారు తాళ్ల పాక అన్నమాచార్యుల వంశీయుల సమక్షంలో 'శ్రీ కళా సారధి' బిరుదుతో తనను, 'కళా మయూరీ' బిరుదుతో తమ సంస్థలో శిక్షణ పొందుతున్న 11 మంది విద్యార్థులను సత్కరించినట్లు స్థానిక శ్రీ మయూరీ నృత్యాలయ శిక్షకురాలు ఎం.శ్రీదేవీ కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆమె నృత్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య పద నృత్య యజ్ఞంలో జిల్లా నుంచి కేవలం తమ సంస్థకు మాత్రమే ఆహ్వానం అందినట్లు పేర్కొన్నారు. చిన్నారులు ప్రదర్శించి శ్రీనివాస కల్యాణం నృత్యరూపకం చూపరులను ఆకట్టుకున్నట్లు వివరించారు. కూచిపూడి కులపతులు, శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం, ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగశాస్త్రి, దుర్గాభవానీ, అన్నమాచర్య వంశీయుడు తాళ్లపాక సందీప్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సంప్రదాయ రీతిలో చీర, పుసుపు– కుంకుమలతో అకాడమీ అధ్యక్షరాలు ఎన్.అరుణకల్యాణి సత్కరించడం మరువలేనిదన్నారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

విజయనగరం ఫూల్‌బాగ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని, చట్టాలను అమలు చేయడంలో తాత్సారం చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక కెఎల్‌పురంలో ఉన్న ప్రజాసంఘాల కార్యాలయంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.శంకర్రావు అధ్యక్షత సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో మధ్యాహ్న భోజన పథకం అక్షయ పాత్ర ప్రాజెక్టుకు రూ.8 కోట్లు అడ్వాన్స్‌గా ఇవ్వటం సరికాదన్నారు. తెలంగాణలో మాదిరిగానే అంగన్‌వాడీ, వీఆర్‌ఏ ఇతరరర ఉద్యోగుకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అదుపు చేయాలని కోరుతూ నవంబరు 9, 10, 11 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి టివి.రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు టి.జీవా, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

- నాలుగు రోజులుగా సాగుతున్న తాటిపూడి రిజర్వాయర్ మెయింటెనెన్స్ పనులు
- గేట్ల మెయింటెనెన్స్ పనులకు రూ.18 లక్షల నిధులు విడుదల
- వేగంగా సాగుతున్న పనులు


గేట్ల రోలర్స్ పనులు పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారి


మెయింటెనెన్స్ పనులు జరుగుతున్న తాటిపూడి గేట్లు

గంట్యాడ (గజపతినగరం) : చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఉంది తాటి పూడి రిజర్వాయర్ అధికారుల పరిస్థితి. ఈ మధ్య కాలంలో కొందరు ఆకతాయిలు రిజర్వాయర్ గేట్లను ఎత్తివేయడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అంత పెద్ద దారుణం జరిగితే గాని అధికారులు స్పందించ లేదు. తాజాగా మళ్లీ ఎలాంటి ఉపద్రవాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అధికారులు పనులు చేపట్టారు. ఈ మేరకు నాలుగు రోజులుగా తాటి పూడి రిజర్వాయర్ మరమ్మతు పనులను చేయిస్తున్నారు.

గేట్ల మెయింటెనెన్స్ పనులకు రూ.18 లక్షలు..

ఎట్టకేలకు అధికారులు స్పందించడంతో ఇటీవల గేట్ల మరమ్మతులకు ప్రభుత్వం నీరు – చెట్టు నిధుల నుంచి రూ.18 లక్షలను విడుదల చేసింది. వాటితో అధికారులు పనులకు శ్రీకారం చుట్టారు. నాలుగు రోజులుగా పనులు నిర్వహిస్తున్నారు. రాజమండ్రి సమీపంలోని కొవ్వూరుకు చెందిన శ్రీ రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారు పనులు దక్కించుకున్నారు. ఈ మేరకు ఆ కంపెనీ సిబ్బంది రిపేరింగ్ వర్కులో నిమగ్నమయ్యారు. నాలుగు గేట్ల వద్ద లీకుల నివారణకు సైడ్ సీల్స్, బాటమ్ సీల్స్, రోలర్ కేసింగ్, గేట్లు పైకి కిందకు కదిలేందుకు గానూ వాటిపై 3 టన్నుల కౌంటర్ వెయిట్‌ను ఏర్పాటు చేస్తామని ఇరిగేషన్ ఏఈ కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ కౌంటర్ వెయిట్ ఒక్కోటి రూ.85 వేల పైచిలుకు ఉంటుందని పేర్కొన్నారు.

వేర్వేరు నిధులతో వివిధ పనులు..

విశాఖ జీవీఎంసీ వారు ఈ ఏడాది అందించిన రూ. 12 లక్షల నిధులను గేట్లపై ఉన్న యంత్రాల మెయింటెనెన్స్ పనులు, గ్రీజ్ పెట్టడం, గేట్లు, పరికరాల పైకప్పులు, రన్‌వే, షిప్‌లకు వేసే ఖరీదైన పెయింటింగ్‌లకు కోసం వినియోగిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అసంపూర్తిగా ఉన్న పెంట కాలువ, ముతా ఛానల్ పనులను జైకా నిధులతో పూర్తి చేస్తామంటున్నారు. రిజర్వాయర్ గట్టుపై మెయింటెనెన్స్ పనులకు రూ.9లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. సాగునీటి సంఘాల అధ్యక్షులు వీటిని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

జిల్లాలోని పెద్ద నీటి వనరుల్లో ఒకటి..

జిల్లాలో ఎక్కువ నీటి నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్లలో తాటిపూడి ఒకటి. తాగు, సాగు నీటి అవసరాలు తీర్చే పెద్ద జలసిరి ప్రాజెక్టు. నిజానికి 297 అడుగుల నీటి సామర్థ్యం తాటిపూడి రిజర్వాయర్ సొంతం. ప్రస్తుం 277.1 అడుగులు నీరు ఉంది. కానీ గతేడాది ఇదే సమయానికి 281 అడుగులు ఉండేది. 2005 తర్వాత ఒక్క ఆగస్టు నెలలోనే ఇంత తక్కువ నీటి శాతం నమోదైందని అధికారులు పేర్కొంటున్నారు. ఏటా ఖరీఫ్ సాగుకు 1,881 ఎంసీఎఫ్‌టీల నీరు ఇవ్వాల్సి ఉంది. ఈ ఏడాది ఇప్పటికే 950ఎంసీఎఫ్‌టీల నీరు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 850 ఎంసీఎఫ్‌టీల నీరు ఖరీఫ్‌కు అందించాల్సి ఉందని పేర్కొంటున్నారు. అయితే ఈ నీటితో ఖరీఫ్ అవసరాలు తీరుతాయని, ఎలాంటి ఇబ్బంది ఉండదని చెబుతున్నారు.

పార్శిల్ సర్వీసును ప్రజలు ఆదరించాలి

పార్వతీపురం టౌన్:



పార్శిల్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎం అప్పన్న

ఆర్టీసీ సంస్థ ఆదివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చిన పార్శిల్ సర్వీసును ప్రజలు ఆదరించాలని ఆర్టీసీ రిజనల్ మేనేజర్ అప్పన్న పేర్కొన్నారు. ఆదివారం పార్వతీపురం వచ్చిన ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ పార్శిల్ సర్వీసు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏఎన్ఎల్ సంస్థ నిర్వహించిన పార్శిల్ విభాగాన్ని ఇప్పటి నుంచి సంస్థే నేరుగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఎప్పటిలాగే కార్గో సేవలను కూడా ఆదరించాలని కోరారు. పార్శిల్ కేంద్రాల నుంచి డోర్ డెలివరీ చేసేందుకు కూడా ప్రయత్నిస్తున్నట్లు ఆర్ఎం తెలిపారు. 9 డిపోల్లో 22 పార్శిల్ సర్వీసు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీస్ ద్వారా రూ. 20వేలు మాత్రమే ఆదాయం వచ్చేదని, ఇకపై రూ.లక్ష వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు.

పాలకొండ, పార్వతీపురం డిపోలు కార్గో సేవలకు బంగారు బాతులు లాంటివని వ్యాఖ్యానించారు. తక్కువ నష్టం వస్తున్న రెండు డిపోల్లో ఈ రెండు ఉన్నాయన్నారు. జూలై 31 వరకు 20 వేల వనితా కార్డులు విక్రయించామని, దాని ద్వారా రూ.25లక్షల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి ఇప్పటివరకు 8500 వనితా కార్డులు అమ్మామన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం బడి బస్సులను నడుపుతున్నామని వీటి సంఖ్యను పెంచే యోచనలో ఉన్నామని వివరించారు.

విజయనగరం నుంచి పార్వతీపురానికి 18, పార్వతీపురం నుంచి సాలూరుకు 14 పల్లె వెలుగు బస్సు సర్వీసులు నడుపుతున్నామని, ప్రయాణికులు బాగా ఆదరిస్తున్నా పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ బాబూరావు, సీఏ శ్రీనివాసరావు, యూనియన్ నాయకుడు ఎం.శ్రీనివాసరావు, కె.శంకరరావు ఏఎస్‌టి.బాబు, సోమ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంఘానికి 500 పుస్తకాలు వితరణ

విజయనగరం అర్బన్:


గ్రంథాలయ సంఘం ప్రతినిధులకు పుస్తకాలు అందిస్తున్న సుగుణాకరరావు

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా కమిటీకి విశాఖ వయోజన విద్య అదనపు సంచాలకుడు కోట్ల సుగుణాకరరావు 500 పుస్తకాలను ఉచితంగా అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంఘం చేపడుతున్న పుస్తక సేకరణ కార్యక్రమానికి స్పందించి తాను ఈ పుస్తకాలు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పుస్తకాలను ఆదివారం సంఘం జిల్లా కమిటీకి అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ఎస్ఎస్.రాజు, మండల అధ్యక్షుడు కె.దయానంద్, ప్రజాగ్రంథాలయ నిర్వాహకుడు షణ్ముఖరావు, విశ్వనాథ్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డీఈఓపై చర్యలకు డిమాండ్

పార్వతీపురం టౌన్ : డీఈఓ అరుణకుమారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటీడీఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎం.వాసుదేవరావునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ డీఈఓపై చర్యల కోసం ఇప్పటికే ఐటీడీఏ పీఓను కలిసి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న హైస్కూళ్ల గేమ్స్‌లో గిరిజన విద్యార్థులపై డీఈఓ పక్షపాత దోరణితో వ్యవహరించారని ఆరోపించారు. ప్రలోభాలకు తలొగ్గి తమకు నచ్చినవారికి దగ్గర వేదికలు వచ్చేలా చూశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓకు తాము ఫిర్యాదు చేస్తే ఆయన డీఈఓపై చర్యల కోసం కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. గతేడాది స్కూల్ గేమ్స్‌లో అర్చరీ ఎంపిక పోటీలను రావాడ రామభద్రపురంలో నిర్వహించారు. కానీ ఆ పోటీల్లో సీతానగరం మండలానికి చెందిన సువర్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లారు. ఈ పనిని దొడ్డిదారిలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి, డీఈఓ చేశారని వాసుదేవరావు నాయుడు ఆరోపించారు. అలాగే అకాడమీ ఎంపికలను కూడా ప్రయివేటు పాఠశాలలకే కట్టబెట్టి గిరిజన విద్యార్థులకు అన్యాయం చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశాన్ని తొలుత గుమ్మలక్ష్మీపురంలో పెడతామని చెప్పిన డీఈఓ తర్వాత సీతానగరానికి మార్చారని పేర్కొన్నారు. ఈ నెల 28న పార్వతీపురంలో స్కూల్ గేమ్స్ అర్చరీ పోటీలు జరుగుతున్నాయని, అదే రోజు విజయనగరంలో విద్యార్థులకు తైక్వాండో పోటీలు నిర్వహిస్తున్నారని, రెండింటినీ ఒకేసారి నిర్వహిస్తే విద్యార్థులు ఎలా పాల్గొంటారని, దీనిలో ఉన్న మర్మమేంటో డీఈఓనే చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో పలువురు పీఈటీలు పాల్గొన్నారు.

సాగునీటి వనరులున్నా..

- వర్షాధారంపైనే ఆధారపడుతున్న రైతన్నలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- కలగా మిగులుతున్న రిజర్వాయర్ల నిర్మాణం



వీలుపర్తిలో మినీ రిజర్వాయర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అప్పటి కలెక్టర్ ఎంఎంనాయక్



మినీరిజర్వాయర్ నిర్మించేందుకు అనువుగా ఉన్న విజయరామసాగర్ చెరువు

వేపాడ:

మండలంలో సాగునీటి వనరులున్నా పొలాలకు అందించడంలో పాలకులు, అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో మండల రైతులు వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేపడుతున్నారు. మండలంలోని వీలుపర్తి రెవెన్యూ పరిధిలో మారికకొండ, దుంగాడ మెట్ట, తాటిమెట్ట, మందపూడి మెట్ట, చలువరాయి మెట్ట మధ్య మినీ రిజర్వాయర్ నిర్మిస్తే రైతులకు ఎంతో మేలు జరిగేది. సర్వే 2,3,4,6లో విశాఖ డెయిరీ నిధులు రూ. ఐదు కోట్లతో మినీ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేసిన ప్రయత్నాలు కార్యరూపం దాల్చలేదు. మినీ రిజర్వాయర్ నిర్మిస్తే సుమారు 10 గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు సాగునీరందే అవకాశం ఉంది.

ఆరు వేల ఎకరాలకు..

కొండగంగుబూడి పంచాయతీలో ఉన్న విజయరామసాగర్ చెరువుపైన మారిక కొండలు రెండు ఉన్నాయి. సాగర్ వద్ద మినీ రిజర్వాయర్ నిర్మిస్తే కల్యాణగుమ్మి గెడ్డ నీరు సాగర్‌లోకి ప్రవేశిస్తాయి. దీంతో 15 పంచాయతీల్లోని సుమారు ఆరు వేల ఎకరాలకు నీరందే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. దివంగత నేత వైఎస్ పాలనలో విజయ రామసాగర్ అభివృద్ధి చేశారు. మాజీ ఎంపీ పురందేశ్వరీ మినీ రిజర్వాయర్‌కు కృషిచేస్తామన్న హామీ నెరవేరలేదు. అలాగే జన్మభూమి సభల్లో సీపీఎం నాయకుడు జగన్ రిజర్వాయర్ నిర్మాణంపై దృష్టి సారించాలని కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించుకున్నా ఫలితం లేదు.

అందని రైవాడ నీరు

రైవాడ నీరు రైతులకు అందజేస్తామన్న పాలకులు, అధికారుల హామీ నేటికీ నెరవేరలేదు. సాగు నీరు అందించాలని కోటపాడు, దేవరాపల్లి, వేపాడ మండలాలకు చెందిన నాయకులు, రైతులు ఏళ్ల తరబడి కోరుతున్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గతేడాది పాదయాత్ర చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు.

సాగు విస్తీర్ణం

మండలంలోని 4927.17 హెక్టార్లలో వరి, చెరుకు, కూరగాయలు, మామిడి, జీడిమామాడి, తదితర పంటలు సాగు చేస్తున్నారు. అంతా వర్షాధారంపైనే సాగు చేపడుతున్నామని, ఈ సమయంలో రిజర్వాయర్లు నిర్మించి సాగు నీరు అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దృష్టి సారించని ప్రభుత్వం



వర్షాధార ప్రాంతాల్లో ఉన్న చిన్న నీటి వనరులను మినీ రిజర్వాయర్లుగా మార్చే విషయంలో ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. విజయ రామసాగర్, వీలుపర్తి ఐదుమెట్టల నడుమ రిజర్వాయర్లు నిర్మించే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సంక్షేమంపై దృష్టి సారించాలి.

– చల్లా జగన్, సీపీఎం నాయకుడు, వేపాడ

రజకులపై ఏళ్ల తరబడి వివక్ష

- ఏపీ రజక సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బారాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు

విజయనగరం రూరల్: రజకులు ఏళ్ల తరబడి వివక్షకు గురవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆంధ్రప్రదేశ్ రజక సేవా సంఘ అధ్యక్షుడు కేతిగుంట్ల సుబ్బారాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రజక సేవా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రజకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వాలు బడ్జెట్‌లో రజకుల సంక్షేమానికి నిధులు విదల్చడం లేదని ఆరోపించారు. అలాగే ధోబీఖానాల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్టీయార్ గృహకల్ప కింద ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా యువజన సంఘం, జిల్లా రజక మహిళా సంఘాలను ఏర్పాటు చేశారు. యువజన సంఘ జిల్లా అధ్యక్షుడిగా వాకలపూడి సన్యాసిరావు, కార్యదర్శిగా గుమ్మడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా గుమ్మడి గోవింద, 15 మందితో కార్యవర్గం ఏర్పాటు చేశారు. రజక మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలిగా చల్లపల్లి సరస్వతి, కార్యదర్శిగా కొవ్వాడ ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా కోటిపల్లి బంగారమ్మతో పాటు మరో 15 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రజక సంఘ గౌరవాధ్యక్షుడు కందివలస సుత్తయ్య, జిల్లా అధ్యక్షుడు మలిచర్ల దుర్గారావు, ప్రధాన కార్యదర్శి గుమ్మడి త్రినాథ్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు, కందివలస అప్పారావు, రజక సంఘం మహిళలు, యువకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి'

విజయనగరం కంటోన్మెంట్: కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయనున్న అత్యంత వెనుకబడిన జిల్లాల జాబితాలో ఏపీకి చెందిన విజయనగరాన్ని చేర్చేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ముద్దాడ మధు కోరారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావుతో కలిసి ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో తిష్ట వేసిన సమస్యలను బీసీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పొట్నూరు భాస్కరరావు, తదితరులు వివరించారు. అలాగే ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

మిలియన్‌మార్చ్‌కు యూటీఎఫ్ మద్దతు

విజయనగరంఅర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వచ్చేనెల 1న విజయవాడలో చేపట్టనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని యూటీఎఫ్ జిల్లా కమిటీ ప్రకటిం చింది. ఈ మేరకు స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, కె.శేషగిరి, జిల్లా కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సదాశివరావు

సెప్టెంబర్ ఒకటిన మిలియన్ మార్చ్

విజయనగరం అర్బన్:

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలనే ప్రధాన డిమాండ్‌తో వచ్చే నెల 1న విజయవాడలో లక్ష మందితో చేపడుతున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులతో ఆదివారం స్థానిక సంఘ కార్యాలయం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏపీసీపీఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిన ఉద్యమ షెడ్యూల్‌కు ఇప్పటికే మద్దతు ఇచ్చామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా చేస్తున్నాయని ఆరోపించారు. సీపీఎస్ రద్దుపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జేసీ రాజు, కమిటీ సభ్యులు బలరాం నాయుడు, వెంకటనాయుడు, మూర్తి, చిన్నంనాయుడు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- కేంద్రమంత్రి అశోక్

బొబ్బిలి రూరల్:

టీడీపీని సంస్థాగతంగా అభివృద్ధి చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర విమాన యాన శాఖా మంత్రి, టీడీపీ నాయకుడు పి. అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బొబ్బిలి కోటలో ముందుగా సయన్వయకమిటీ సమావేశం నిర్వహించి, అనంతరం పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశోక్ మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు టీడీపీలో అవినీతి తగ్గిందని వ్యాఖ్యానించారని, అయితే ఇంకా పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం అందరిపై ఉందని సూచించారు. రాష్ట్ర భూగర్భ గనుల శాఖా మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ, ఇప్పటి వరకు 90 శాతం సంస్థాగత కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేశామని, మిగిలిన పది శాతం కమిటీలను కూడా త్వరలోనే ఎంపిక చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎమ్మెల్యేలు బొబ్బిలి చిరంజీవులు, పతివాడ నారాయణస్వామినాయుడు, మీసాల గీత, కిమిడి మృణాళి, ఎమ్మెల్సీలు గుమ్మడి సంధ్యారాణి, ద్వారపురెడ్డి జగదీష్, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, శోభా హైమావతి, తూముల భాస్కరరావు, భంజ్‌దేవ్, ఎల్‌ఎల్ నాయుడు, బేబీనాయన, తెంటు లక్ష్మునాయుడు, తూముల అచ్యుతవల్లి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని పౌరవిమానయాన శాఖామంత్రి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. కోటలో జరిగిన టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరువు మండలాల ప్రకటనపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర భూగర్భ గనుల శాఖా మంత్రి ఆర్వీ సుజయ్‌కృష్ణ రంగారావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

విజయనగరం టౌన్: గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఏర్పాటు చేసిన భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. భరతనాట్య అధ్యాపకురాలు హిమబిందు పర్యవేక్షణలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. అనంతరం బెంగళూరుకి చెందిన అంజలి శ్రీరామ్ గాత్ర కచేరీ ఆహూతులను కట్టిపడేసింది. వయోలిన్‌పై జ్ఞానదేవ్, మృదంగంపై ధన్వాడ ధర్మారావు, మోర్సింగ్‌పై బి.వెంకటేష్ సహకరించారు. కళాశాల ప్రిన్సిపల్ బురిడి అనురాధా పరశురామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంగీతాభిమానులు పాల్గొన్నారు.

వేడుకగా గణపతి నిమజ్జనం



విజయనగరం టౌన్: పట్టణంలోని మహారాజా సంస్కృత కళాశాల శత జయంతి మందిరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గణపతి మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. వేదపండితుల వేదమంత్రోచ్చారణలతో స్వామివారి మట్టి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. కోట జంక్షన్, గుమ్చీ మీదుగా ఊరేగింపు కొనసాగించి, అయ్యకోనేరులో నిమజ్జనం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవి, లిఫ్టింగ్ హ్యాండ్స్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.అచ్చిరెడ్డి, సామాజికవేత్త పీవీ నరసింహరాజు (బుచ్చిబాబు), వేదపండితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి - వివేకం	కృష్ణా -జయ జానకి నాయక
సప్తగిరి -వీఐపీ-2	
లీలామహల్ -	ఐనాక్స్ :
రంజని - ఫిదా	ఆనందో బ్రహ్మ
శివరంజిని - ఆనందో బ్రహ్మ	అర్జున్‌రెడ్డి
ఎన్‌సీఎస్ - ఆదిత్య	జయ జానకి నాయక
న్యూపూర్ణ -నేనే రాజు నేనే మంత్రి	వివేకం
ఆదిత్య -అర్జున్‌రెడ్డి	వీఐపీ-2
	నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	28	30
ఎన్‌సీఎస్ (224177)	28	30
ఎన్‌వీఆర్ (225810)	28	30
శ్రీనివాస(224301)	28	30

రైతుబజారు ధరలు (ఆదివారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.29	బంగాళాదుంపలు	రూ.10
వంగ(నలుపు)	రూ.25	అల్లం	రూ.58
టమాటా దేశవాళీ	రూ.44	పచ్చిమిర్చి	రూ.43
టమాటా హైబ్రిడ్	రూ. --	వెల్లుల్లి	రూ.52
బెండ	రూ.23	గోరుచిక్కుడు	రూ.23
కాకర	రూ.22	మునక్కాడలు	రూ.35
బీర	రూ.25	కాప్సికమ్	రూ.43
క్యాబేజీ	రూ.23	కీరదోస	రూ.24
పొడుగు చిక్కుడు	రూ.25/33	నక్కదోస	రూ.18
క్యారట్	రూ.25/37	కంద	రూ.28
దొండ	రూ.25	చామ	రూ.28
బీట్‌రూట్	రూ.25	ఫ్రెంచ్ బీన్స్	రూ.40
ఉల్లిపాయలు	రూ.24	పొటల్స్	రూ.40
		ఆగాకరకాయలు	రూ.35/70

వేడుకగా 'పువ్వాడ' వార్షికోత్సవం

విజయనగరం టౌన్: పువ్వాడ ఆంజనేయులు, పువ్వాడ భాస్కరరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ మూడో వార్షికోత్సవం ఆదివారం స్థానిక కొత్తఅగ్రహారంలోని కన్యకపరమేశ్వరీ కల్యాణ మంటపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండొందల మంది విద్యార్థులకు రెండు లక్షల అరవై వేల రూపాయలను ఉపకార వేతనాల కింద పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొడ్డు కృష్ణ కళాశాల కరస్పాండెంట్ బొడ్డు కృష్ణ మాట్లాడుతూ, సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయంతో చదవాలని సూచించారు. డాక్టర్ ఎ.గోపాలరావు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యమన్నారు. సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ఎంతో గొప్ప ఆశయంతో ప్రతిభావంతులైన పేదలకు ఆర్థికసాయం అందించడం గర్వించదగ్గ విషయమన్నారు.



విద్యార్థినికి ఉపకార వేతనం అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

సంస్థ అధ్యక్షుడు జైహింద్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఆర్థిక సాయమందించడమే సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కృష్ణమాచార్యులు, కాపుగంటి ప్రకాష్, మార్కండేయులు, రవి, పెదబాబు, ప్రభాకర్, నారాయణమ్మ, రాంజీ, సుదర్శన్ పాల్గొన్నారు.

అచ్ఛా దినాల్లేవు..

- సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు

విజయనగరంపూల్‌బాగ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూడేళ్ల పాలనలో అన్నీ చచ్చే దినాలే తప్ప అచ్ఛా దినాల్లేవని సీపీఎం విజయనగరం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక డాబాతోట, రామకృష్ణానగర్, పువ్వాడ కళాసీ జట్ల వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూడేళ్ల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసిందన్నారు. ఆ తర్వాత కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకువచ్చి కార్మిక సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. లౌకికవాదాన్ని తుంగలోకి తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శించారు. అలాగే నోట్ల రద్దుతో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులను రుచి చూపించిందని చెప్పారు. జీఎస్టీ పేరుతో



సమావేశంలో మాట్లాడుతున్న శంకరరావు

ప్రజలపై భారాలు వేసిందని ఆరోపంచారు. బాబు వస్తే జాబు వస్తుందని ప్రచారం చేసి గద్దెనెక్కిన చంద్రబాబు ఉన్న జాబులన్నీ ఊడగొట్టి అందర్నీ నిరుద్యోగుల్ని చేశారని మండిపడ్డారు. చంద్రబాబు పుణ్యమా అని జిల్లాలో 30 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆరోపించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకుడు బూర్లి రమణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సద్గుణాల యువతే దేశాభివృద్ధికి మూలం



మాట్లాడుతున్న మహరాజా కేంద్రాస్పత్రి మానసిక చికిత్స విభాగాధినేత సత్యనారాయణ

విజయనగరం అర్బన్: మంచి గుణవంతులైన యువత వల్లే దేశాభివృద్ధి జరుగుతుందని మహారాజా కేంద్రాస్పత్రి మానసిక చికిత్స విభాగాధినేత బి. సత్యనారాయణ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎంఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో 'యువత వ్యవసనాల మత్తులో పడొద్దు' అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎన్ వెంకటరావు, జాతీయ విద్యాకమిటీ కన్వీనర్ డాక్టర్ ఏవీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో హర్షం

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండడంతో వరినారు ఎండిపోతుందన్న ఆందోళనలో ఉన్న రైతులకు వర్షం ఎంతో ఊరటనిచ్చింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఉభాలు జరుగుతున్నందున, ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, పట్టణ కేంద్రంలోని పలు రహదారులు నీటితో నిండిపోయాయి.



గుంకలాంలో వరి ఊభాలు

తగాదాలతో భవిష్యత్ అంధకారం

విజయనగరం టౌన్: ఇరుగుపొరుగున్నవారు తగదాలు పడితే ఆ ప్రభావం పిల్లలపై పడి వారి భవిష్యత్ అంధకారం అవుతుందని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. యాతపేటలో ఇటీవల కాలంలో జరుగుతున్న తగాదాల నేపథ్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అదేపనిగా తగాదాలు పడితే వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలకు స్పందన



విజయనగరం అర్బన్: పట్టణంలోని ప్రదీప్‌నగర్ కాలనీలో వరసిద్ధి వినాయక మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలకు విశేష స్పందన లభించింది. విశిష్ట ఆస్పత్రి వైద్యుల సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ శిబిరంలో 150 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. సుగర్, బీపీ, తదితర పరీక్షలు నిర్వహించారు.

– నేడు లడ్డూ వేలం పాట

ప్రదీప్‌నగర్ కాలనీలో వినాయక మంటపం వద్ద లడ్డూ వేలంపాటను సోమవారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

సేవతోనే సంతృప్తి

విజయనగరం టౌన్: నిరుపేదలు, వృద్ధులు, రోగులకు సేవలు చేయడంతోనే సంతృప్తి పొందవచ్చని హెల్ప్‌డెస్క్ ఏఎస్సై కట్టోజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక పూల్‌బాగ్‌లో ఉన్న శ్రీవాసవీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ హెచ్‌సీ రమేష్, వన్‌టౌన్ కానిస్టేబుల్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు లేక ఇక్కట్లు..



విజయనగరం పూల్‌బాగ్: పట్టణంలోని పూల్‌బాగ్‌రోడ్డు గణపతికాలనీలో ఉన్న గురజాడ పబ్లిక్ స్కూల్‌కి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలమైతే మట్టి రోడ్డు కాస్త బురదమయం కావడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) పిరం దీవులు – కథియవార్ తీరం
2) నొరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైపిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసోలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైద్గా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధుశాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకోస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కవ్రత్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్టీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) దుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం **నదులు**
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుంద్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపీనాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జుహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమోటా దీవి 4) కవ్రత్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్టీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మో లియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$


9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$

10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.





11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $= \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

టైలరింగ్, మెహందీలో శిక్షణ

సాక్షి, మైత్రి మహిళ ఆధ్వర్యంలో టైలరింగ్, మెహందీలో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టైలరింగ్ విభాగంలో బాడీ మెజర్‌మెంట్స్ అండ్ కటింగ్, డ్రాఫ్టింగ్ థియరీ, మెథడ్ ఆఫ్ కటింగ్ అండ్ స్టిచ్చింగ్, నెక్ ఫినిషింగ్, ప్యాచ్ వర్క్, కాలర్‌నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్, కొటారి, బోట్‌నెక్ బ్లౌజ్ విభాగాల్లో శిక్షణ ఉంటుందన్నారు. వీటికి 900 రూపాయలు ఫీజుగా నిర్ధారించారు. ఆసక్తి గల అభ్యర్థులు సత్యకృష్ణ ఫ్యాషన్ డిజైనింగ్ హౌస్, ఎంఆర్‌ఓ ఆఫీస్ దరి, చిన్నవీధి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. అలాగే మెహందీ, నెయిల్ ఆర్ట్ విభాగంలో కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, అరబిక్, ఇండియన్, దుల్హాన్, మొరబీన్స్ డిజైన్స్‌తో పాటు బేసిక్ నెయిల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి ఫీజు 600 రూపాయలు. ఆసక్తి గల అభ్యర్థులు యు న్యూలుక్ బ్యూటీ పార్లర్, అయ్యప్ప సదన్, కోరాడ వీధి, 16–3–36, ఎంపీ హౌస్ దరి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. 27–08–17 నుంచి 30–08–17లోగా పేర్లు నమోదు చేసుకుంటే, 31008–17 నుంచి 06–09–17 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96662 83534 నంబర్‌కు సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికలు రేపు

విజయనగరం మున్సిపాలిటీ: రాష్ట్ర స్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొనబోయే జిల్లా జట్ల ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కోరాడ వెంకటప్రభావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పట్టణంలోని అయోధ్య మైదానంలో అండర్–17 బాలుర క్రికెట్ జట్టుతో పాటు, అండర్–14,17 బాల, బాలికల టెన్నీకాయిట్ జట్ల ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బొబ్బిలి మండలం పారాదిలో అండర్–14, 17 సాఫ్ట్‌బాల్ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు ఆయా తేదీల్లో ఎంపిక ప్రాంగణాల వద్దకు హాజరుకావాలని కోరారు. అండర్–14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2004 తర్వాత, అదేవిధంగా అండర్–17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1–1–2001 తర్వాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు విధిగా ఆధార్‌తో పాటు ముందు తరగతి మార్కుల లిస్టు, వయస్సు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 97016 56856 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అండర్ -16 తైక్వాండో పోటీలకు స్పందన


తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

విజయనగరం మున్సిపాలిటీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఎస్‌ఏ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్–16 తైక్వాండో పోటీలకు స్పందన లభించింది. జిల్లా తైక్వాండో అసోసియేషన్ నేతృత్వంలో పట్టణంలోని భాష్యం పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 100 మంది క్రీడాకారులు హాజరైనట్లు అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఈ నెల 29న బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీవీఎల్ నాగేశ్వరరావు, తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు కె.బాలాజీ, అనిత, దేవి, తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో తూర్పుగోదావరి హవా..

- ఫైనల్స్‌కు చేరుకున్న జట్లు


అండర్-14 విభాగంలో ఫైనల్స్‌కు చేరుకున్న తూర్పుగోదావరి క్లస్టర్ జట్టు

శృంగవరపుకోట రూరల్:

ఎస్.కోట మండలం కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతున్న 28వ రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ మీట్–2017 పోటీల్లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్లు హవా కనబరిచాయి. అండర్–14 బాలుర విభాగం, అండర్–17 బాలికలు, బాలుర విభాగం, అండర్–19 బాలుర విభాగాల్లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన సెమీఫైనల్స్ బాలికల విభాగం అండర్–14లో కొప్పల్ క్లస్టర్ జట్టు కాలికట్‌పై 7–6 పాయింట్లతో.. అండర్–17లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్టు ఉత్తర కెనడాపై 3–2 పాయింట్లతో.. అండర్–19లో ఎర్నాకులం జట్టు ఉత్తర కెనడాపై 9–2 స్కోర్‌తో విజయాన్ని సాధించి ఫైనల్స్‌కు చేరాయి. అలాగే బాలుర విభాగం అండర్–14లో ఉత్తరకెనడా జట్టు మెదక్ జట్టును 25–24 స్కోర్‌తో.. తూర్పుగోదావరి జట్టు హసన్ జట్టును 20–8 పాయింట్లతో.. అండర్–17లో కొప్పల్ జట్టు మెదక్‌ను 14–12 పాయింట్ల తేడాతో.. తూర్పుగోదావరి జట్టు ఎర్నాకులంపై 17–05 పాయింట్లతో.. అండర్–19లో తూర్పుగోదావరి జట్టు ఉత్తర కెనడాపై 17–11 స్కోరుతో.. హసన్ జట్టు ఎర్నాకులం జట్టును 15–9 స్కోర్‌తో ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. కాగా తూర్పుగోదావరి క్లస్టర్ జట్టులో స్థానిక కిల్తంపాలెం (విజయనగరం) జవహర్ నవోదయ క్రీడాకారులు అత్యధికంగా ఉండి ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ఫైనల్స్‌లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్లు విజయం సాధించాలని స్థానిక నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ దామా అంజయ్య, ఉప ప్రిన్సిపల్ ఎం.సత్యవతి, సహాయ పర్యవేక్షకులు ఎం.శ్రీనివాసరావు (శ్రీకాకుళం), ఆర్గనైజర్లు రవిరాజు, ఆర్‌వీ రాఘవేంద్ర, పీడీ జనార్దన్‌నాయుడు, తదితరులు ఆకాంక్షించారు.

నేటి నుంచి సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీ


ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లా వేదికగా జాతీయ స్థాయి క్రికెట్ సమరానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీ పేరిట నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 18 వరకు జరగనున్నాయి. డెంకాడ మండలం చింతలవలసలో గల డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో కేంద్ర పౌరవిమానయాన శాఖమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, కలెక్టర్ వివేక్‌యాదవ్ టోర్నీని సోమవారం ప్రారంభించనున్నారు. సీసీఐ నిబంధనల ప్రకారం టెస్ట్ మ్యాచ్ తరహాలో నాలుగు రోజుల పాటు ఒక్కో మ్యాచ్ జరగనుండగా, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొనున్నాయి. టోర్నీ నిర్వహణకు రూ. 70 లక్షలు ఖర్చు చేస్తుండగా... అంతర్జాతీయ క్రికెటర్లు అనమ విహారి, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, కణాల్‌పాండ్యా, పార్థివ్‌పటేల్, రోహిత్‌శర్మ , ఆర్పీసింగ్, తదితర క్రీడాకారులు ఆయా జట్లకు ప్రాతినిథ్యం వహించనున్నారు. టోర్నీ నిర్వహణలో భాగంగా పూల్–ఏ లో ఆంధ్రా, బరోడా క్రికెట్ అసోసియేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, నైరోబి ప్రొవిన్షియల్ క్రికెట్ అసోసియేషన్ జట్లు.. పూల్–బీ లో ఆంధ్రా ప్రెసిడెన్సీ–11 , గుజరాత్, ఓఎన్‌జీసీ , హెచ్‌పీసీఏ జట్లున్నాయి. ఇదిలా ఉంటే డెంకాడ మండలంలో గల డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో ఆంధ్రా, ఆంధ్రా ప్రెసిడెన్సీ–11, ఐఓసీ జట్లకు చెందిన క్రీడాకారులు ఆదివారం ముమ్మర సాధన చేపట్టారు. మూడు రౌండ్‌లలో నిర్వహించే లీగ్ కమ్ నాకౌట్ టోర్నీలో మ్యాచ్‌లను డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానం, సర్ విజ్జి స్టేడియంలతో పాటు విశాఖలో గల డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ‌వీడీసీఏ క్రికెట్ స్టేడియంలలో నిర్వహించనుండగా, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.దేవవర్మ తెలిపారు.

విజియనగరం జిల్లా ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం దక్కింది. బోధనా నైపుణ్యానికి గుర్తింపు లభించింది. కళారూపాలతో పాఠ్యాంశాలను బోధిస్తూ.. విద్యార్థులను ఆకర్షిస్తూ.. పాటలతో సమాజాన్ని జాగృతం చేయడంలో 'గురువు' పాత్ర పోషిస్తున్న శంకరరావును జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఈ అవార్డుకు రాష్ట్రం నుంచి ముగ్గురు ఎంపిక కాగా అందులో మన జిల్లా నుంచి శంకరరావు ఎంపిక కావడం ఆనందదాయకం.

విజయనగరం అర్బన్:

ఆయన కలం పడితే అమృత పదాలొస్తాయి. పాఠ్యాంశాలపై గేయాలు రాసినా.. ప్రకృతి ప్రాధాన్యతను చేప్పే రూపకాలు రచించినా ఆయనకు సరిలేరనిపిస్తారు. గళం విప్పితే మాధుర్యస్వరం వినిపిస్తుంది. కళ కోసం కళ కాదని.. ప్రజల కోసమని.. ప్రజల్ని చైతన్యవంతులను చేయడాకని.. ఇదే లక్ష్యంగా పెట్టుకొని ప్రకృతి ప్రాధాన్యతను వివిధ కళారూపాలతో చెప్పి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సంపాదించుకుంటున్నారు. మరోవైపు వినూత్న శైలిలో బోధన సాగిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో జాతీయ స్థాయి అవార్డుల ఖ్యాతి గడించారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆయన పేరు బొంతల కోటి శంకరరావు. విజయనగరం జిల్లా గజపతినగరం మండలం, గంగచోళ్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ కేడర్ విభాగంలో రాష్ట్రానికి కేటాయించిన మూడింటిలో శంకరరావు ఉన్నారు. వచ్చేనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం నాడు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.


సంగీత సామాగ్రితో పాఠ్యాంశాలను బోధిస్తున్న శంకరరావు

పాఠ్యాంశాలను పాటలుగా మలచి...

- కళా రూపాల్లో పాఠ్యాంశాల బోధన
- ప్రకృతి మిత్ర 'బొంతల కోటి'కి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
- ఐక్యరాజ్య సమితో గుర్తింపు
- రాష్ట్రంలో అవార్డుకు ఎంపికైన ముగ్గురిలో శంకరరావు ఒకరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయలోకం
- వచ్చేనెల 5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రదానం

కళారూపాలతో బోధన ఆయన ప్రత్యేకత

పాఠ్యాంశలను కళారూపాలతో బోధనలు అందిస్తున్న తొలి ఉపాధ్యాయుడు శంకరరావు. జానపద కళారూపాలు, పాట, నృత్యం, కోలాటం, బుర్రకథ, వీధినాటకం, ఏక పాత్రాభినయాలతో 6 నుంచి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించి, అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించారు. స్వయంగా హార్మోనియం, కీ బోర్డు, గిటార్ వంటి వాయిద్య పరికరాలు పలికించి, ఆట, పాటలతో ఆనందకర వాతావరణంలో పాఠ్యాంశాలు బోధించి బడి అంటే భయాన్ని పోగొట్టి విద్యారంగంలో వినూత్న పోకడలకు నాంది పలికారు.

పాఠ్యపుస్తక రచయితగా...

విద్యారంగంలో వినూత్న పోకడలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తక రచయితగా పాల్గొని కళారూపాల పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టారు. దీనికి ఉత్తమ పాఠ్యపుస్తక రచయితగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ఇచ్చింది. ఉపాధ్యాయుల బోధనా శైలిపై కరదీపికలను రూపొందించి జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి 20వేల మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.


ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి సత్కారం పొందుతున్న శంకరరావు

సామాజిక సేవల్లో ముందంజ

సమాజ రుగ్మతలపై అనేక కళాయాత్రలను చేపట్టారు. కోమటిపల్లి, దాసపేట, పోరలి గ్రామాలలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేసి ఫలితాలను సాధించారు. నాలుగు మండలాలలో 2000 పొదుపు డ్వాక్రా సంఘాలను ఏర్పరచి, ఆ మహిళలకు మద్యపాన నిషేధం, మూఢ నమ్మకాల అనర్థాలపై చైతన్యం కలిగించారు. అధికజనాభా, ప్లాస్టిక్ అనర్థాలు తదితర రుగ్మతలపై కళారూపాలు, పాటలతో ప్రచారం చేశారు.

ఆలోచింపచేసిన సీడీలోని అంశాలు

- అంతరించిపోతున్న పంటలు, కనుమరుగవుతున్న పక్షులు, జంతువులు, సమస్త జీవరాశులను కాపాడుకోవాలని, జీవావరణ, పర్యావరణ పరిరక్షణకు సమతుల్యత అవసరమంటూ కళారూపకం ప్రదర్శన..
- నింగి, నేల, నీరు, వాయువులు, కాలుష్య కారకాలతో దెబ్బతింటే, ఇది మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతోందని చెబుతూ ప్రత్యేక నాటిక..
- పర్యావరణ పరిరక్షణతోనే జీవవైవిధ్యం వికస్తుందని జీవవైవిద్య పరిరక్షణకు అందరూ కంకణబద్ధులై కదలాలని 'వందేమాతరమంటూ...' చైతన్య గీతం..
- ఆచారాలు, సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు, జీవనశైలి కనుమరుగవ్వడం వల్ల కలిగే జీవవైవిద్య వినాశనాన్ని 'మనపల్లె పాతకాల పద్ధతులు' అంటూ కోలాటం ప్రక్రియ..
- అంతరిస్తున్న జీవకోటికి మానవుని దుశ్చర్యల నుంచి రక్షణ కల్పించమని ప్రాథేయపడే హృదయ విదారమైన అంశాలను పొందుపరుస్తూ 'కన్న తల్లి .. ఓ నేలమ్మ.. మాకు కంటి మీద మాకు కునుకులేదమ్మా..' అంటూ నృత్య రూపకం..
- ప్రపంచానికి మార్గదర్శకత్వం మన జీవవైవిద్యమని చెప్పే. పిల్లి నుంచి పులి వరకు, తులసి మొక్క నుంచి ఊడల మర్రి వరకూ, పిచ్చుక నుంచి సైబీరియన్ పక్షుల వరకూ వికసిస్తుంది మన దేశం. కళకళలాడే పూలు, వాటిపై విగిసిపడే తుమ్మెదలు అంటూ ప్రకృతి సౌందర్యాన్ని వివరిస్తూ 'ఓయ్ చమకచమ.. చమకచమ..' అంటూ జానపద గీతాలు..
- అభివృద్ధి ముసుగులో మనిషి చేస్తున్న దుశ్చర్యలతో జీవకోటి కోర్టులో మనిషే మొదటి ముద్దాయంటూ, మన చర్యలను ఆపాలంటూ 'మార్పుకోసం' బుర్రకథ...
- వ్యవసాయంలో వాడే క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువుల వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ, సంప్రదాయ పంటల ప్రాధాన్యతను వివరిస్తూ 'రామునా సెందినాలే. . 'గుణపాఠమే మేం చెబుతాం...' అంటూ బృంద నృత్యాన్ని సీడీలో పొందుపరిచారు.

ఐక్యరాజ్య సమితిలో గుర్తింపు..

జీవ వైవిద్యం–పర్యావరణంపై శంకరరావు రూపొందించిన రూపకాలు ఐక్యరాజ్య సమితి (యూఎన్ఓ) గుర్తింపుతో పాటు 192 దేశాలకు చెందిన ప్రపంచ మేధావులను ఆకర్షించాయి. ఆ సదస్సులో 19 రోజుల పాటు ఆయన పాటలను' ప్రకృతి మిత్ర'లోని కళారూపాలుగా మలిచి వివిధ భాషలలో ప్రదర్శించారు. ఆయా రూపాలను వారి దేశాల మాతృ భాషలో తర్జుమా చేసి వాడటానికి ముందుకు వచ్చారట. మన దేశం తరపున మన రాష్ట్ర జానపద కళారూపాలు జోడిస్తూ, జీవవైవిద్యంపై కళారూపాల 'ప్రకృతి మిత్ర' సీడీని సదస్సులో ప్రదర్శించిన ఘనత ఆయనకే దక్కింది. మాతృభాషా పదాల తీపిదనాన్నిస్తూ.. స్వీయ స్వర మధురగానం అందించారు. జీవవైవిద్య సదస్సులో శంకరరావు స్వీయ గానాలాపన చేయడమే కాకుండా హైదరాబాద్‌లో గల 150 మంది విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రపంచదేశాల ప్రతినిధుల ముందు ప్రదర్శించే అరుదైన అవకాశం పొందారు. భారతదేశ ఘన కీర్తిని సదస్సులో ఎలుగెత్తి చాటారు.

ప్రకృతి మిత్ర సీడీ రూపకల్పన

ప్రకృతి మిత్ర సీ.డీ.లో పాటల నృత్య బృంద గానం, కోలాటం, తప్పెటగుళ్లు, బుర్రకథ, బృందనృత్యం మొదలగు జానపద కళలకు ఉన్న ప్రాధాన్యంపై జీవవైవిద్య చైతన్య అంశాలు పొందుపరిచారు.

శంకరావు గురించి...


బొంతల కోటి శంకరరావు

బొంతలకోటి శంకరరావుది బొబ్బిలి మండలంలోని కోమటిపల్లి గ్రామం. భాగవతార్ బొంతలకోటి శంకరరావు, పార్వతమ్మలు తల్లిదండ్రులు. ఆయన ఇప్పటివరకు రెండు వేల పాటలు రాశారు. 30 బుర్రకథలు, 20 నాటికలు, 20 కథానికలు రచించారు. తన రచనా గానంతో వివిధ సామాజిక సమస్యలపై 10 పుస్తకాలు ప్రచురించారు. 11 కళారూపాల సీడీలను రూపొందించారు. ఉపాధ్యాయడిగా విధులను నిర్వహిస్తూ పాటలు, కళారూపాలు, సంగీతం, వాయిద్య పరికరాలతో ఆరు నుంచి 10 తరగతుల వరకూ గల సాంఘికశాస్త్ర పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. పాటలతో పాఠాలు, కళారూపాలతో విద్యాబోధన దేశంలో ప్రప్రథమంగా రూపొందించి, మేధావుల ప్రశంసలు అందుకున్నారు. జీవ వైవిద్యంపై 70 పాటలు, ఐదు బుర్రకథలు, రెండు నాటికలు రచించారు. ర్యాగింగ్ నిర్మూలనపై తయారుచేసిన 'మనోపదం' సీడీ దేశవ్యాప్తంగా ప్రాచుర్యంపొందింది.


అందుకున్న అవార్డులు.. పురస్కారాలు..

ముంబయి ఎస్ఎన్‌డీటీ ఉమెన్స్ యూనివర్సిటీ నుంచి రాష్ట్రపతి అవార్డు, కామన్వెల్త్ దేశాల అంతర్జాతీయ అవార్డు, సాక్షరభారత్ జాతీయ పురస్కారం, ఐక్యరాజ్య సమితి జీవవైవిద్య అందర్జాతీయ అవార్డు, లీడ్ ఇండియ జాతీయ పురస్కారం, బాల సాహిత్య పురస్కారం, సేషన్ గ్రీన్ టీచర్ అవార్డు, ఉత్తమ రచయిత అవార్డు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ జాతీయ అవార్డులు అందుకున్నారు.

సాక్షి 9

మనిషిని మనిషిగా చూపించేదే 'కన్యాశుల్కం'

- గురజాడ పాత్రలు సజీవ సాక్ష్యాలు
- గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు నేడు
- గురజాడ విగ్రహం నుంచి స్మారకభవనం వరకూ ర్యాలీ
- రజత ఫలకం, ఉత్సవ సావనీర్ ఆవిష్కరణ
- హాజరుకానున్న ఇన్‌చార్జి మంత్రి


గురజాడ అప్పారావు

ఆడపిల్లలను అంగడి సరుకులా సంతలో అమ్మడం.. బాల్య వివాహాలు, వేశ్యవృత్తి, న్యాయస్థానాల తీరు తెన్నులు, భర్త చనిపోయిన భార్యల దుర్భర జీవితాలు, అమాయకులను నమ్మించి మోసం చేసే తీరును కళ్లకు కట్టినట్టు చూపించేదే కన్యాశుల్కం నాటకం. విభిన్న పాత్రల సమాహారం. నాటి సమాజాన్ని జాగృతం చేసేందుకు మహాకవి గురజాడ అప్పారావు రచించిన నాటకం ప్రదర్శించి 125 ఏళ్లు పూర్తయింది. జాతీయ ఉత్సవాలకు విజయనగరం ముస్తాబైంది. గురజాడ స్వగృహంలో సోమవారం ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా నాటకం తీరు తెన్నులు, గురజాడను కదిలించిన నాటి అంశాలను ఓ సారి గుర్తుచేసుకుందాం.


గురజాడ మునిమనవడు ప్రసాద్


విజయనగరం టౌన్: మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటకం కన్యాశుల్కం. 1892లో తొలిసారిగా గురజాడ స్నేహితులు గోమటం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ హైస్కూల్‌లో తొలి ప్రదర్శన నిర్వహించారు. 1992లో డాక్టర్ డి.వై సంపత్ కుమార్ కన్వీనరుగా వందేళ్ల కన్యాశుల్కం ఉత్సవాలను స్థానిక ఎమ్.ఆర్.కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. అప్పుడు తొమ్మిది గంటల పాటు సంపూర్ణ కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించారు. 2017 ఆగస్టు నెలతో 125 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ జాతీయ ఉత్సవాలను నిర్వహిస్తోంది.



అజరామరం కన్యాశుల్కం

కన్యాశుల్కం నేటికి 125 ఏళ్లు పూర్తిచేసుకున్నప్పటికీ అందులోని ప్రతీ అంశం నేటి సమకాలీన అంశాలతో ముడిపడే ఉంది. ఆడ పిల్లలను డబ్బులకు సంతలో పశువులను అమ్మినట్లు అమ్మేవారు. దీనిని నిర్మూలించేందుకు ఆనందగజపతిరాజు చట్టం తేవాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు. ఆనందగజపతిరాజు ప్రేరణతో గురజాడ కన్యాశుల్కాన్ని సృష్టించారు. సుమారు 40కి పైగా పాత్రలతో కన్యాశుల్కంలోని ప్రతీ అంశాన్ని సమాజ మార్పునకు, కొత్త ఆలోచనలు మనిషిలో రావాలని, మనిషిని మనిషిగా చూడాలని, గురజాడ తన పాత్రలకు జీవం పోశారు. నాడు డబ్బులకు ఆడపిల్లలను కొనుగోలు చేసేవారు. ఇప్పుడు డబ్బిచ్చి పెళ్లి కొడుకులను కొనుక్కుంటున్నారు. నాడు కన్యాశుల్కం. నేడు వరశుల్కం నడుస్తోంది. బాల్య వివాహాలను అరికట్టడం, వేశ్యవృత్తి నిర్మూలన, న్యాయస్థానాల్లో తీరుతెన్నులు, భర్త చనిపోతే భార్యలు పడే బాధలను కళ్లకు కట్టినట్లు తను సృష్టించిన పాత్రలతో చూపించారు గురజాడ.





భాగవతంపై గురజాడ రాసుకున్న పేరు


గురజాడ చదివిన శ్రీమద్భాగవతం


గురజాడ వాడిన కుర్చీ, టేబుల్


లుబ్ధవధాన్లు పాత్ర సుబ్బారావును అభినందిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు


గిరీశం పాత్రధారి ఎంఎన్ఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న చిప్పాడ నరసింహమూర్తి


ఎబి.సుబ్బారావు, లుబ్ధవధాన్లు పాత్రధారి, విజయనగరం

17 ఏళ్లుగా లుబ్ధవధానులు పాత్ర పోషిస్తున్నా

కన్యాశుల్కంలో లుబ్ధవధాన్లు పాత్ర చుట్టూనే అన్ని పాత్రలు తిరుగుతుంటాయి. 17 ఏళ్లుగా లుబ్ధవధాన్లు పాత్రను పోషిస్తున్నాను. సినీనటులు జె.వి.రమణమూర్తి, సోమయాజులు బృందం కన్యాశుల్కం నాటకాన్ని విశేష ప్రచారంలోకి తీసుకువచ్చారు. నవయువ ఆర్ట్స్ కిశోర్ దర్శకత్వంలో తొమ్మిది గంటల పాటు అంధ్రదేశంలో పలు ప్రదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. కన్యాశుల్కం నాటకం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను పూర్తిస్థాయిలో గురజాడ తన జీవితమంతా గడిపిన విజయనగరంలో చేయకపోవడం విచారకరం.

–ఎ.బి.సుబ్బారావు, లుబ్ధవధాన్లు పాత్రధారి, విజయనగరం

చుట్ట కాల్చడం కోసం ఆపసోపాలు పడ్డా

కన్యాశుల్కం నాటకంలో గిరీశం పాత్ర ఎంతో వైవిద్యమైనది. స్వతహాగా చుట్ట అలవాటు లేదు. నాటకం రక్తికట్టించాలంటే ఆ పాత్రకు చుట్టే ప్రధానం. అందుకోసం ఆపసోపాలు పడ్డాను. గిరీశం పాత్రకు చా.సో, రమణయ్య మాస్టారు, డాక్టర్ ఎ.గోపాలరావు, మానాప్రగడ, కె.సత్యనారాయణ వంటి వారెందరో పలు రకాల సూచనలు, సలహాలు అందించేవారు. 1988 నుంచి గిరీశం పాత్రధారిగా కన్యాశుల్కంలో పాత్ర పోషిస్తున్నాను. లైట్స్ ఆన్ అండ్ ఆఫ్‌లో తొమ్మిది గంటల పాటూ రికార్డు కోసం చేసిన ప్రదర్శనలో నేను పాల్గొనడం నా అదృష్టం. కళాకారులకు తగినంత గుర్తింపు లేదు. ఎందరో నాలానే బాధపడుతున్నారు. ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఉత్సవాలు నిర్వహించేటప్పుడైనా సమాచారం అందిస్తే ఎంతో బావుంటుంది. –చిప్పాడ నరసింహమూర్తి, గిరీశం పాత్రధారి, రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి

పాత్రల తీరు అనన్యసామాన్యం

'ఎప్పటికెయ్యద ప్రస్తుత.. అప్పటి కామాటలాడి' అన్న విధంగా గిరీశం పాత్రను అబద్దాలే ఆయువుపట్టుగా ఏ ఎండకు, ఆ గొడుగు పడుతూ పబ్బం గడిపే పాత్రలో చక్కగా చూపించారు. బుచ్చమ్మను లేవదీసుకుని వెళ్లేందుకు పథకం పన్నుతాడు. అది నెరవేరదు. నాటకానికి ప్రతినాయడుకు గిరీశం. నాటకంలో మధురవాణి ప్రధాన పాత్ర అత్యద్భుతం. సంస్కారం , మానవత్వం ఆమె ఆభరణాలు. అగ్నిహోత్రవధానులు రెండో కుమార్తె సుబ్బి పెళ్లి తప్పించడంతో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మధురవాణి నాటకానికి మణిపూస. ఒకే సమస్యతో బాధపడుతున్న ముగ్గురు మహిళలను మూడు విభిన్న కోణాల్లో గురజాడ సృష్టించారు. బుచ్చమ్మ అమాయకురాలు. ప్రపంచ జ్ఞానం లేనిది. మీనాక్షి రామప్ప పంతులు మాయలో పడుతుంది. పెళ్లి చేసుకుంటాడని నమ్ముతుంది. అంధ విశ్వాసాలను ఎదురించే ధీరురాలిగా సృష్టించారు గురజాడ. పూటకూలమ్మ పాత్ర గిరీశంతో కలిసి ఉంటుంది. వీటితో పాటూ లుబ్ధావధానులు, కరటకశాస్త్రి, రామప్పపంతులు, సౌజన్యారావు పంతులు ఇలా ప్రతీ పాత్ర ఓ అద్భుతమని చెప్పుకోవచ్చు. అందుకే ప్రపంచంలోనే కన్యాశుల్కం గుర్తింపు పొందింది.

నేటి కార్యక్రమాల వివరాలిలా..

జిల్లా సాంస్కృతిక మండలి సహకారంతో సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక సత్య లాడ్జి నుంచి గురజాడ స్మారక భవనం వరకూ ప్రదర్శన నిర్వహిస్తారు. గురజాడ విగ్రహానికి ప్రముఖులు నివాళులర్పించిన అనంతరం ర్యాలీ మొదలవుతుంది. ర్యాలీలో పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు, విద్యార్థులు పాల్గొంటున్నారు. అనంతరం 11 గంటలకు గురజాడ స్మారక భవనంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు గుర్తుగా రజత ఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. అదేభవనంలో కన్యాశుల్కం జాతీయ ఉత్సవాలపై రూపొందించిన సావనీర్‌ను ప్రముఖులు ఆవిష్కరిస్తారు. కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ మీడియా సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ విజయభాస్కర్, జేసీ శ్రీకేష్ బి.లత్కర్, మెజాయిక్ సాహిత్య సంస్థ ప్రతినిధి రామతీర్థ తదితరులు పాల్గొననున్నారు. కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాల్లో భాగంగా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని జిల్లా, పట్టణంలోని సాహితీవేత్తలు, రచయితలు, కళాకారులు, గురజాడ అభిమానులు, పట్టణ ప్రజలంతా కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ వివేక్ యాదవ్ కోరారు.

చిత్రాల్లో కన్యాశుల్కం..

విజయనగరం టౌన్: నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ వెంకట అప్పారావు సృష్టించిన కన్యాశుల్కం నాటకంలోని ప్రధాన ఘట్టాలను పట్టణానికి చెందిన చిత్రకారిణి, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత సిరిపురపు ప్రవల్లికా నారాయణ్ తన కుంచెతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చిత్రాల్లో నాటకాన్ని స్ఫురింపజేశారు.


మధురవాణితో గిరీశం ముచ్చట్లు


మధురవాణి, బుచ్చెమ్మ సన్నివేశం


ప్రవల్లికా నారాయణ్
కొలిస్తే కోవిల్లోనే కాల్తాలోయ్ అంటూ చుట్ట గురించి వివరిస్తున్న గిరీశం


కన్యాశుల్కం నాటకంలో ఓ సన్నివేశం